తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
31 జనవరి 2026
పేజీలు : 12
Follow :

# పకడ్బందీగా ఎన్నికలు

◆ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




**మహబూబ్ నగర్ టౌన్ జనవరి 30 (జనం సాక్షి):** మునిసిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రిసైడింగ్,సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, త్వరలో జరగనున్న మునిసిపల్ ఎన్నికలను అన్ని రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకునే అవకాశం ఉన్నందున, ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రిసైడింగ్ అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా తమ విధులను నిర్వర్తించాలని సూచించారు. శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిగా శ్రద్ధగా విని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలపై సమగ్ర అవగాహన పొందాలని తెలిపారు. ఏవైనా సందేహాలు ఏర్పడితే, ప్రిసైడింగ్ అధికారులకు అందజేసిన కరదీపికను హ్యాండ్ బుక్ జాగ్రత్తగా అధ్యయనం చేసి, చట్టబద్ధంగా, స్వేచ్ఛాయుతంగా మరియు నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే, తమకు కేటాయించిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు సకాలంలో చేరుకొని, ఫారం--12కు సంబంధించిన అన్ని ఎన్నికల సామగ్రిని పూర్తిగా పరిశీలించి, ఏవైనా లోపాలు ఉన్నాయా లేదా నిర్ధారించుకోవాలని సూచించారు. తమకు కేటాయించిన సిబ్బందిని సమన్వయంతో సమీకరించి, అందరూ కలిసికట్టుగా ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శివేంద్ర ప్రతాప్, సీఎంఓ సుధాకర్ రెడ్డి, మాస్టర్ శిక్షకులు బాలు యాదవ్ బైకాని, నాగరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## నాగర్ కర్నూల్‌లో నామినేషన్ల జోరు

**నాగర్‌కర్నూల్, జనవరి 30 (జనంసాక్షి) :** నేడు నాగర్‌కర్నూల్ పట్టణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీజేపీ సభ్యుల నామినేషన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీ రామాలయం దేవాలయం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఛాంచీ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం బీజేపీ జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి మాట్లాడుతూ, మోదీ ప్రభుత్వం పట్టణాల అభివృద్ధి కోసం 'అమృత్ భారత్' పథకం ద్వారా భారీగా నిధులు కేటాయిస్తోంది. నరేంద్ర మోదీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయి. నాగర్‌కర్నూల్ పట్టణ ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వం అభివృద్ధిని గుర్తించి, మున్సిపల్ ఎన్నికల్లో కమలం *మిగతా 7లో..*

## అంగరంగ వైభవంగా శ్రీ సమ్మక్క -సారాలమ్మ జాతర

**-వేల సంఖ్యలో మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

**-కోనేరులు, గుండాల వద్ద పుణ్య స్నానాలు,**

**- రెండేళ్ల కు ఒకసారి వచ్చే జాతర లో భక్తులు పరవశించి పోయారు**



కోహెడ జనవరి 30 (జనంసాక్షి): మండలం లోని పర్వేద, తంగళ్ళపల్లి, వింజపల్లి గ్రామాలలో వెలిసిన శ్రీ సమ్మక్క - సారాలమ్మ అమ్మవార్లను మండలం లోని అన్ని గ్రామాల నుండి భక్తులు వేల సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. *మిగతా 10లో..*

## నేటి నుంచి శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**ఆధ్యాత్మిక శోభలో జడ్చర్ల పట్టణం**

**నేడు కళ్యాణోత్సవం.. రేపు రథోత్సవం**



జడ్చర్ల, జనవరి 30 (జనంసాక్షి): జడ్చర్ల పట్టణంలో ఆధ్యాత్మిక సందడి మొదలైంది. భక్తుల కొంగుబంగారం, కోరిన కోర్కెలు తీర్చే దైవంగా వెలుగొందుతున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు (జాతర) శనివారం (నేటి) నుంచి అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఇందుకు దేవాలయాని *మిగతా 12లో..*

## తప్పులకు ఆస్కారం లేకుండా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 30 (జనం సాక్షి):** జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్షలకు 21,884 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరు కానున్నట్లు అధికారులు వివరించారు. ఇంటర్ మొదటి *మిగతా 7లో..*

## చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు

**- ఏసీపీ సదానందం**



చేర్యాల జనవరి 30 (జనంసాక్షి) : రెండవ సాధారణ ఎన్నికల్లో నామినేషన్ కేంద్రాన్ని హుస్నాబాద్ ఏసీపీ సదానందం శుక్రవారం పరిశీలించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతవారైన వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ నెల 11న జరిగే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో *మిగతా 7లో..*

## స్క్రూటినీలో తిరస్కరణకు గురైతే అప్పీల్ చేసుకోవచ్చు

**జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి**



**వనపర్తి బ్యూరో జనవరి 30 జనంసాక్షి** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం సాయంత్రంతో ముగియగా శనివారం స్క్రూటినీ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రణాళికలు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి ఆదేశిం చారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ నుండి మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ప్రత్యేక అధికారులతో *మిగతా 7లో..*



## మాజీ సర్పంచ్ శశికళా రెడ్డికి అధికారులు కృతజ్ఞతలు

రాజాపూర్, జనవరి30(జనంసాక్షి) : మండల పరిధిలోని గుండ్ల పొట్లపల్లి గ్రామంలో వ్యవసాయ బోరు బావులకు, ఉన్న విద్యుత్ మోటర్లకు ఉన్న బకాయిలు గ్రామం మొత్తం రైతులు ఒకేసారి విద్యుత్ బిల్లులు చెల్లించాలని, అందుకు సహకరించిన గ్రామ సర్పంచ్ మాసయ్యకు, రంగారెడ్డి గూడ మాజీ సర్పంచ్ శశికళా రెడ్డికి విద్యుత్ శాఖ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. మొత్తం విద్యుత్ బకాయిలు చెల్లించినందుకు గుండ్లపొట్లపల్లి గ్రామా రైతులు జిల్లాలో అన్ని గ్రామలకు ఆదర్శంగా నిలచారని విద్యుత్ శాఖ డీఈ చంద్రమౌళి అన్నారు. ఏడీఈ నవీన్, ఏఈ వెంకటేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పశు సంక్షేమం,సంరక్షణపై పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు



మానవపాడు, జనవరి 30 (జనం సాక్షి)
పశు సంక్షేమ పక్షోత్సవాలలో భాగంగా శుక్రవారం మానవపాడు మండల కేంద్రంలో గల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో.. మండల పశువైద్యాధికారి డాక్టర్ పుష్పలత అధ్యక్షన, ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్ సహకారంతో.. పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు, పశు సంరక్షణపై అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ.. పెంపుడు జంతువుల సంరక్షణ పాడి పరిశ్రమ పై అవగాహన వన్యప్రాణుల సంరక్షణ గురించి విద్యార్థులకు తెలపడం జరిగింది. మరియు డాక్టర్ హరిప్రియ మాట్లాడుతూ,జోనోటిక్ వ్యాధుల గురించి మరియు రేబిస్ వ్యాధి పట్ల అవగాహన విద్యార్థులకు కల్పించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ పుష్పలత, డాక్టర్ హరిప్రియ, పశువైద్య సహాయకులు బీసన్న, ప్రధానోపాధ్యా యులు, శివ ప్రసాద్, టీచర్లు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బంగారు మైసమ్మ తల్లికి ఘనంగా అభిషేక పూజలు

జడ్చర్ల, జనవరి 30 (జనంసాక్షి): మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో 44వ జాతీయ రహదారి పక్కన, ఐబి బంగ్లా సమీపాన వెలసిన శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వారంలో అమ్మవారికి అత్యంత



ప్రీతిపాత్రమైన రోజైన శుక్రవారం కావడంతో అమ్మవారికి పాలు, పెరుగు, పంచామృతాలతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం అమ్మవారిని పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి, ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తీర్థప్రసాదాలను స్వీకరించారు. పూజా కార్యక్రమాల్లో దేవాలయ కమిటీ సభ్యులు గోనెల నరేందర్, గుండు చంద్రశేఖర్, వుల్లి యాదగిరి, రామారావు, వీరేష్, మహిళా భక్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 27వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా నక్క మంజుల నాగరాజు గౌడ్ నామినేషన్





సంగారెడ్డి టౌన్ జనవరి 30 (జనం సాక్షి)
సంగారెడ్డి పట్టణంలోని 27వ వార్డు టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి నక్క మంజుల నాగరాజు గౌడ్ శుక్రవారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌన్సిలర్‌గా వార్డు ప్రజలు ఆశీర్వదించి కౌన్సిలర్ గా ఎన్నుకోవాలని అన్నారు. వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటి సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలు మర్చిపోలేరని అన్నారు. వార్డు అభివృద్ధి లక్ష్యంతో ముందుకెళ్తామని అన్నారు ఎమ్మెల్యే చింత ప్భాకర్ హరీష్ రావుల నాయకత్వంలోని అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రజలు ఆశీర్వదించి



అవకాశం ఇయ్యాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా శ్రీలత, శ్రీశైలంయాదవ్



సంగారెడ్డి టౌన్ జనవరి 30 (జనం సాక్షి)
తొమ్మిదో వార్డులోని ఉన్న సమస్యలను పరిష్కరించేందుకే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ 9వ వార్డు అభ్యర్థి శ్రీలత శ్రీశైలం యాదవ్ శుక్రవారం సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని ఏండ్ల నుండి తొమ్మిదో వార్డు అభివృద్ధి చెందాలేదని వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకే ఈ అవకాశం వచ్చిందని ప్రజలు ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ , బలపరిచిన శ్రీలత శ్రీశైలం యాదవ్ ఆశీర్వదించి అవకాశం ఇయ్యాలని వారు కోరారు నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యం వెళ్తామని వారి సహకారంతోనే అభివృద్ధి చేస్తామని అన్నారు అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉందని వార్డు అభివృద్ధి చేసుకునే విధంగా నిధులు తెచ్చుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్ యాదవ్, వెంకన్న, మహేష్, సుబ్బు, తదితరులు పాల్గొన్నారు.





## ఇంటలిజెన్స్ అధికారి మృతి పట్ల ఎస్పీ సంతాపం

### కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేత

న్యాల్ కల్, జనవరి 30, (జనం సాక్షి) : న్యాల్ కల్, ఝరాసంఘం మండలాలకు చెందిన ఇంటలిజెన్స్ (పోలీస్ విభాగం ఐబి) క్షేత్రస్థాయి అధికారి అధికారి సీహెచ్ నారాయణ మృతి చెందడం పట్ల హైదరాబాద్ ఇంటెలిజెన్స్ ఎస్పి కరుణాకర్, హైదరాబాద్ జోన్ ఆర్ఐఓ తిరుపతి, జహీరాబాద్ డిఎస్పి సైదా నాయక్, జహీరాబాద్ పట్టణ, గ్రామీణ సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, తదితరులు తరలివచ్చి శుక్రవారం సంతాపం తెలుపుతూ నివాళులర్పించారు. గురువారం రాత్రి హృదయ సంబంధిత (గుండెపోటు) అనారోగ్యంతో ఇంటలిజెన్స్ అధికారి మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న ఇంటలిజెన్స్ ఎస్పి, సిబ్బంది జహీరాబాద్



పట్టణంలోని చెన్నారెడ్డి కాలనీలోని మృతుడు సిహెచ్ నారాయణ స్వగృహానికి వెళ్లి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. న్యాల్ కల్ మండలం, చీకూర్తి గ్రామ వాస్తవ్యులైన నారాయణ ఇంటెలిజెన్స్ అధికారిగా విధులు నిర్వహిస్తూ.. జహీరాబాద్ లోని చెన్నారెడ్డి కాలనీలో నివాసముంటున్నారు. మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న చీకూర్తి గ్రామస్తులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు తరలివచ్చి అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏదులలో శీతాకాల స్పెషల్ క్యాంప్

**- స్వచ్ఛ భారత్, డ్రగ్స్, మద్యం, మూఢ నమ్మకాలపై అవగాహన**

**- ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపీడీఓ రఘురాములు**



రేవల్లి, జనవరి 30 (జనంసాక్షి) వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో ఎడ్యుకేషన్) ఎన్ఎస్ఎస్ యూనిట్స్ 2 ఒ 4 ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు శీతాకాల శిబిరం నిర్వహిస్తున్నట్లు ఏదుల గ్రామ సర్పంచ్ పరుశ రాముడు అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏదుల మండలం ఎంపీడీవో రఘు రాములు హాజరై ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఉద్దేశించి ప్రసంగించారు. వాలంటీర్లు ఏదుల గ్రామంలో స్వచ్ఛభారత్, రోడ్లు, వీధులను శుభ్రపరచడం, డ్రగ్స్, మద్యంపై అవగాహన, ప్లాస్టిక్ నిషేధం, పాము కాటు మొదలైన కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తారని అన్నారు. జాతీయ సేవా పథకం అంటేనే దేశ సేవ అని గ్రామాభివృద్ధియే దేశాభివృద్ధి కనుక జాతిపిత మహాత్మా గాంధీ గారి చెప్పినట్టు ప్రతి గ్రామం కూడా స్వచ్ఛత వైపు అడుగులు వేస్తూ దేశాభివృద్ధి సాధించినప్పుడే ఎన్ఎస్ఎస్ లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఏడు రోజులపాటు ఒక గ్రామంలో ఉండి సేవ చేసే అవకాశం రావడం గొప్ప అదృష్టం అన్నారు. కాబట్టి వచ్చిన అవకాశాన్ని వదులుకోకుండా పాజిటివ్ దృక్పథంతో ముందుకెళ్లాలన్నారు. విద్య అంటే బడి మాత్రమే కాదని బడి బయట చదివే అనుభవం పొందేది ప్రతిదీ కూడా విద్యలో భాగమేనన్నారు. అది మీకు ఎన్ఎస్ఎస్ ద్వారా అవకాశం వచ్చిందన్నారు. గ్రామ సర్పంచ్ పరుశరాముడు మాట్లాడుతూ... సామాజిక సేవ చేసే అవకాశం వచ్చిందని అది జీవితంలో మీకు మరిచిపోలేని ఒక అనుభూతిని ఇస్తుందని, ఇటువంటి అవకాశాల్ని సక్రమంగా వినియోగించుకొని ఏడు రోజులపాటు స్వచ్ఛందంగా మా గ్రామాల్లో పనిచేసి వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు, ముఖ్యంగా ప్రజల్లో మూఢనమ్మకాలు, బాల్యవివాహాలపై, బహిరంగ మల విసర్జన, వివిధ రకాల సీజనల్ వ్యాధులు, ఇంకుడు గుంతల ఆవశ్యకత, గ్రామ సమగ్ర సర్వే లాంటి అంశాలపై అవగాహన నిర్వహించాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ రఘునందన్ మాట్లాడుతూ... దేశ శక్తి మొత్తం కూడా యువత చేతుల్లో ఉంది కనుక యువత తలచుకుంటే ఈ దేశ తలరాత మారుతుందని అది ఎన్ఎస్ఎస్ ద్వారా సాధ్యపడుతుందని తెలియజేశారు. గ్రామంలో ఎన్ఎస్ఎస్ సేవా చాలా అవసరమని, ఏడు రోజుల పాటు గ్రామంలో ఉండి, గ్రామ స్వరూపాన్ని అధ్యయనం చేసి ప్రగతి పథంలో నడిపించే అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి యాదగిరి, పంచాయతీ సెక్రెటరీ రంగస్వామి, మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు, జిల్లా పరిషత్ పాఠశాల పిటి రాజేందర్, కె. రమేష్ యాదవ్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డా. రాఘవేంద్ర, దామ్ సింగ్, తలారి వెంకటస్వామి, ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థి వి6 రిపోర్టర్ అర్జున్, ఏదుల గ్రామ వార్డు మెంబర్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికలు

## బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన



సంగారెడ్డి టౌన్ జనవరి 30 (జనం సాక్షి) సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయబోతున్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ అభ్యర్థులను సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ అధికారికంగా శుక్రవారం ప్రకటించారు.

సంగారెడ్డి జిల్లా ఎన్నికల సమన్వయకర్తగా వ్యవహరిస్తున్న పటోళ్ల శశిధర్ రెడ్డి , ఎన్నికల ఇన్‌చార్జిగా నియమితులైన సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజ నర్సు , పట్టణ అధ్యక్షులు రాస వెంకటేశ్వర్లు , కార్యదర్శి నరసింహులు, మాజీ సిడిసి చైర్మన్ బుచ్చి రెడ్డి , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విజేందర్ రెడ్డి , డాక్టర్ శ్రీహరి , హాకీమ్ తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం ఈరోజు 32 వార్డులకు బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించగా, మిగిలిన 8 వార్డుల అభ్యర్థులను త్వరలోనే ప్రకటిస్తామని నాయకులు తెలిపారు.

**బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితా**

వార్డ్ నంబర్ 1 -- దండు నర్సిములు
వార్డ్ నంబర్ 3 -- నంద నాయకుల నరసింహారాజు
వార్డ్ నంబర్ 4 -- కసిని శ్రీకాంత్
వార్డ్ నంబర్ 5 -- షాజిదా బేగం (ఔ/శీ యూనిస్ బేగ్)
వార్డ్ నంబర్ 7 -- మొగుళ్ళ శరత్ యాదవ్
వార్డ్ నంబర్ 8 -- కర్రే సురేష్
వార్డ్ నంబర్ 9 -- లాడే శిరీష (ఔ/శీ బాలు)
వార్డ్ నంబర్ 10 -- ప్యాట విటల్ రెడ్డి
వార్డ్ నంబర్ 11 -- పొన్న దశరథ్ రెడ్డి
వార్డ్ నంబర్ 12 -- పొన్న రాజేందర్ రెడ్డి
వార్డ్ నంబర్ 14 -- అల్లూరి లక్ష్మణ్
వార్డ్ నంబర్ 16 -- కొత్తపల్లి శ్రీకాంత్
వార్డ్ నంబర్ 17 -- నౌషిన్ (ఔ/శీ ఎండి మున్ను)
వార్డ్ నంబర్ 18 -- దుర్గాల లక్ష్మి
వార్డ్ నంబర్ 19 -- చాకలి స్వప్న (ఔ/శీ నర్సింలు)
వార్డ్ నంబర్ 20 -- గౌసియా బేగం
వార్డ్ నంబర్ 22 -- మున్నూరు విష్ణువర్ధన్
వార్డ్ నంబర్ 23 -- ఎం.ఆర్. మనోరంజని (ఔ/శీ వెంకటేశ్వర్లు)
వార్డ్ నంబర్ 24 -- అరిఫా బేగం
వార్డ్ నంబర్ 25 -- అంజుమ్ (ఔ/శీ ఎండి అజ్జు)
వార్డ్ నంబర్ 26 -- ఎండి జీషన్ పర్వేజ్
వార్డ్ నంబర్ 27 -- నక్క మంజులత (ఔ/శీ నాగరాజు గౌడ్)
వార్డ్ నంబర్ 28 -- కాశీపురం లక్ష్మి (ఔ/శీ గంగయ్య)
వార్డ్ నంబర్ 29 -- బేగరి శ్రీకాంత్
వార్డ్ నంబర్ 31 -- శంకరి విజేందర్ రెడ్డి
వార్డ్ నంబర్ 32 -- నాయకోటి అశ్విని (ఔ/శీ నవీన్ కుమార్)
వార్డ్ నంబర్ 33 -- ఆర్.వి. గోవర్ధన్ నాయక్
వార్డ్ నంబర్ 34 -- షబానా బేగం
వార్డ్ నంబర్ 35 -- శంకరన్నోల్ల శైలజ (ఔ/శీ మల్లేశం)
వార్డ్ నంబర్ 36 -- లాడే మనీలా (ఔ/శీ మల్లేశం)
వార్డ్ నంబర్ 37 -- బలవంతుల జలేందర్ రావు
వార్డ్ నంబర్ 38 -- ఎండి జాఫర్

ప్రతి ఒక్కరు బి ఆర్ ఎస్ నాయకులు కృషి పట్టుదలతో పనిచేసి ప్రతి వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచే లక్ష్యంతో పనిచేయాలని అన్నారు, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ఎండగట్టాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలే ఇప్పటివరకు అమలు కాలేవని ప్రజలను మోసం చేసి మళ్లీ అబద్ధపు హామీలు ఇస్తారని వారిని నమ్మి ప్రజలు మోసపోవద్దని అన్నారు బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుదాం అని అన్నారు



## సహాయ నిధితో .. పేదలకు మేలు

పాపన్నపేట, జనవరి 30 (జనంసాక్షి) : ముఖ్యమంత్రి సహాయ నిధి తో పేద ప్రజలకు మేలు జరుగుతుందని పాపన్నపేట కాంగ్రెస్ నాయకులు నరేందర్ గౌడ్ అన్నారు. మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం పాపన్నపేట గ్రామానికి చెందిన బెస్త శివయ్య,సుంకరి అశోక్ లకు చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పేద,మధ్య తరగతి కుటుంబాలకు ఈ నిధి ఎంతో ఉపయోగకరమన్నారు. నాయకులు ఖలీమ్,కిష్టయ్య,సంగమేశ్వర్,సత్యగౌడ్,శివయ్య, సామెల్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**- పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలన**

**- విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం**



రాయికోడు, జనవరి 30,(జనం సాక్షి) విద్యార్థిని విద్యార్థులకు మేను ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం సుధాకర్ రెడ్డిలు సూచించారు. మండల పరిధిలోని అల్లాపూర్ చౌరస్తాలో గల ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలను తాసిల్దార్ ఆశాజ్యోతి,ఎంపీడీవో ఎంఏ షరీఫ్ లతో కలిసి పరిశీలించారు. పాఠశాలలో వడ్డిస్తున్న అన్నం సాంబారు,స్టోర్ రూమ్ లోని నిత్యవసర సరుకులను పరిశీలించారు అనంతరం విద్యార్థిని విద్యార్థులతో కలిసి భోజనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో గురుకుల పాఠశాలకు కోట్ల రూపాయలతో విద్యార్థులకు అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచు కోవలని కోరారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులున్నారు.

# పరిహారం అందించాలని నిమ్జ్ భూ నిర్వాసితుల ఏకగ్రీవ తీర్మానం

న్యాల్ కల్, జనవరి 30, (జనం సాక్షి) : జాతీయ ఉత్పాదక మండలి (నిమ్జ్) ప్రాజెక్టులో భూములు, వ్యవసాయ పరికరాలు, పంటలు, వివిధ రకాల వృక్షాలు, వ్యవసాయ ఆధారిత తదితర పరికరాలను కోల్పోయిన భూ నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని పలువురు భూ నిర్వాసితులు ప్రభుత్వం ప్రభుత్వ, యంత్రాంగానికి విన్నవించారు. శుక్రవారం మండలంలోని రుక్మాపూర్ గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ సురేష్ కుమార్ (ఏకగ్రీవంగా ఎన్నిక) అధ్యక్షతన భూ నిర్వాసితులు, పలువురు రైతులు సమావేశమయ్యారు. నిమ్జ్, రెవెన్యూ అధికారులు వెంటనే నిమ్జ్ పరిధిలో ఉన్న పట్టా, అసైన్డ్, తదితర భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ మేరకు జహీరాబాద్ నిమ్జ్ అదనపు కలెక్టర్, స్థానిక రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేయనున్నట్లు బాధిత రైతులు తీర్మానం చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రంజిత్, భూ నిర్వాసితులు శివకుమార్, శ్రీనివాస్, చందర్, రాజు, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం జన్మదిన వేడుకలు

మక్తల్, జనవరి 30 (జనంసాక్షి)
మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం వారి నివాసంలో పార్టీ శ్రేణులు గజమాల శాలువాతో ఘనంగా నిర్వహించి సన్మానించారు. సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తన శ్వాస ఉన్నంతవరకు మక్తల్ నియోజకవర్గ ప్రజల మధ్యనే తన జీవితాన్ని గడుపుతానని తెలిపారు. నియోజకవర్గ ప్రజలే నాకు తల్లిదండ్రులని వారి సుఖ దుఃఖాలలో భాగస్వామ్యం అయి ఉంటానని తెలిపారు.

ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. నాకు ఈ ప్రజలు తప్ప మరెవ్వరూ లేరని ఆ ప్రజలే నాకు తల్లిదండ్రులు లాంటివారని తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు అభిమానులు అందరూ తనను సన్మానించి తన అభిమానులను చూపినందుకు ఎల్లప్పుడూ మీకు సేవకుడిగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో




బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి దూది బాలరాజు యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహా గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త శ్రీనివాస్ గుప్తా, రాజుల ఆశిరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు, అనుగొండ మాజీ సర్పంచ్ కొత్త కాపు గోవర్ధన్ రెడ్డి మాజీ వాడు సభ్యులు అన్వర్ హుస్సేన్, మొగులప్ప, రాములు, శివారెడ్డి, నరసింహారెడ్డి, అశోక్ కుమార్ గౌడ్, జుట్ల శంకర్, జుట్ల సాగర్, బండారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.




# యూరియా బుకింగ్ యాప్ ద్వారా కొనుగోలు చేయాలి

## - ఏవో డాకేశ్వర్ గౌడ్

చిన్నంబావి జనవరి 30 జనం సాక్షి
యూరియా బుకింగ్ యాప్ ద్వారా కొనుగోలు చేయాలని ఏవో డాకేశ్వర్ గౌడ్ అన్నారు. శుక్రవారం నాడు చిన్నంబావి మండల కేంద్రంలో ఏవో డాకేశ్వర్ గౌడ్ ఫర్టిలైజర్ షాపుల దగ్గర మాట్లాడారు. రైతులు యాప్ బుకింగ్ ద్వారా యూరియా కొనుగోలు చేయాలి. రైతులు ముందస్తుగా యూరియా బ్యాగులను యాప్‌లో బుక్ చేసుకోవాలని, తనకు దగ్గరలో ఉన్న డీలర్లతో పాటు జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి రైతు కూడా సహకరించగలరని వ్యవసాయ శాఖ తరపున కోరుతున్నామని ఏవో డాకేశ్వర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అరుణ మరియు రైతులు ఫర్టిలైజర్ డీలర్లు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంట్లో పట్టపగలు చోరీ

రేవల్లి, జనవరి 30 (జనంసాక్షి)
గోపాల్ పేట మండలంలోని రేకుల గడ్డ తండాకు చెందిన గాజుల జమ్ములు అనే వ్యక్తి ఇంట్లో పట్టపగలు ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి 9 తులాల బంగారం, 8 తులాల వెండి, ఒక లక్ష రూపాయలు దొంగతనం చేసినట్లు ఇంటి యజమాని జమ్ములు తెలిపారు. జమ్ములు ఫిర్యాదు మేరకు స్థానిక గోపాల్ పేట్ ఎస్సై జగన్మోహన్, వనపర్తి సిఐ రత్నం సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.



# ప్రమాదకరంగా ఉన్న నీటి ట్యాంకును తొలగించాలి

వెల్దండ జనవరి 30 (జనంసాక్షి) :
మండలంలోని గ్రామపంచాయతీ పరిధిలోని చల్లపల్లి గ్రామంలో ఇండ్ల మధ్యన, నిరుపయోగంగా, ప్రమాదకరంగా ఉన్న నీటి ట్యాంకును తొలగించాలని కాలనీవాసులు అన్నారు. ఇండ్లకు సమీపంలో, శిథిలావస్థకు చేరి, నిరుపయోగంగా ఉన్న ట్యాంక్ ఎప్పుడు తమ ఇండ్లపై కూలి పడుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సందర్శించి నీటి ట్యాంకును పరిశీలించి తొలగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పకాడి కృష్ణయ్య, పోలే చక్రవర్తి, కొమ్ము పర్వతాలు, పోలే పార్వతమ్మ, పకాడి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కుష్టు వ్యాధిపై అవగాహన

చిన్నశంకరంపేట జనవరి 30(జనం సాక్షి)
మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు కుష్టి వ్యాధి పై లెప్రసి అధికారి శంకర్ రాథోడ్ శుక్రవారం అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎవరికైనా ఐదు మచ్చల లోపు ఉన్నట్లయితే పి.బి చికిత్స అందిస్తామని ఐదు కన్నా తక్కువ స్పర్శ లేని మచ్చలు ఉన్నవారికి ఎంబి చికిత్స అందిస్తామని తెలిపారు. కుష్టి వ్యాధి ఉన్నవారు భయపడవలసిన అవసరం లేదని చికిత్స ద్వారా కోల్కుంటారని సూచించారు. స్పర్శ



మచ్చలు ఉన్నవారు నేరుగా ఆసుపత్రికి వచ్చి చికిత్స చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శశిధర్, సిహెచ్ఓ యాదగిరిరావు, సిబ్బంది పాల్గొన్నారు.



# డీఎస్పీ నాగేంద్రచారిని కలిసిన సీపీఐ నాయకులు

చేర్యాల (జనంసాక్షి) జనవరి 30 : సిరిసిల్ల డీఎస్పీ గా విధులు నిర్వహిస్తున్న కత్రోజు నాగేంద్ర చారిని శుక్రవారం కార్యాలయంలో చేర్యాల ప్రాంత సీపీఐ నాయకులు అందె అశోక్, వలబోజు నర్సింహా చారి, ఆత్మకూరి హరిక్రిష్ణ చారి లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

# వరికోలు గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం

కోహెడ జనవరి 30:( జనం సాక్షి):
మండలం లోని వరికోలు గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బోయిని నిర్మల -జయరాజు హాజయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల్లో అంటరానితనం రూపు మాపడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఎక్కడైనా అంటరాని తనం అని దళితుల ను చిన్న చూపు చూసిన పోలీస్ లకు పిర్యాదు



చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుధగోని దేవరాజ్, హెడ్ కానిస్టేబుల్ మురళి మోహన్, గ్రామపంచాయతీ కార్యదర్శి బాబు, జిపిఓ రాజశేఖర్, ఏఎన్ఎం జ్యోతి ,కారోబార్ రాజు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్పును గెలిచిన గజగట్లపల్లి శంకరంపేట్ క్రీడాకారులు

చిన్నశంకరంపేట జనవరి 30(జనం సాక్షి)
మండల స్థాయి సీఎం కప్ పోటీలలో చిన్న శంకరంపేట మండలం గజగట్లపల్లి, శంకరంపేట పాఠశాల విద్యార్థులు పోటీల్లో పాల్గొని ఆడి మొదటి బహుమతి అందుకున్నారు. అనంత మండల విద్యాధికారి పుష్ప వేణి, వాణి కుమారి, దీప్లా రాథోడ్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతూ క్రీడల్లో రాణించాలని, సీఎం కప్ గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. మొదటి బహుమతిగా గజగట్లపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు వాలీబాల్ లో అందుకోగా, రెండవ బహుమతి మిర్జాపల్లి, శంకరంపేట,



వెంకటరావుపల్లికి చెందిన విద్యార్థులు అందుకున్నారు. ఈ గెలుపొందిన విద్యార్థులకు రాధా స్టీల్, కావేరి యజమాన్యం సహకారంతో కప్పును అందించారు. ఈ కార్యక్రమంలో కేర్రే పోచయ్య, పిడి. రతన్, అల్లి నరేష్, బుదయ్య, రహీం, బాలరాజ్ బాలరాజులు సర్పంచ్ నాగభూషణం ఉప సర్పంచ్ రాజు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 32వ వర్డ్ బారసా అభ్యర్థిగా మజ్జిగ సూజిత విశ్వేశ్వర్

జహీరాబాద్, జనవరి 29 (జనం సాక్షి)
మున్సిఫల్ ఎన్నికల్లో భాగంగా 32వ వర్డ్ బారసా అభ్యర్థిగా మజ్జిగ సుజిత విశ్వేశ్వర్ నామినేషన్ వేశారు. ఈ సందర్బంగా అభ్యర్థి సుజిత విశ్వేశ్వర్ మాట్లాడుతూ తనను గెలిపిస్తే వార్డు అభివృద్ధికి కృషిచేస్తానని అన్నారు. 32వ వార్డు ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ఆమె అన్నారు. కులమతాలకు అతీతంగా వార్డు అభివృద్ధికి పాటుపడతానన్నారు. వ్యక్తిగత ప్రయోజనాలకోసం కాకుండా కాలనీ అభివృద్ధికోసం,యువత భవిష్యత్తు కోసం ఎన్నికల్లో పోటీచేస్తున్నానని ఆమె అన్నారు. వార్డు ప్రజలందరూ నన్ను ఆశీర్వదించి అధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు.






# సంపూర్ణత అభియాన్ 2.0 విజయవంతం చేయాలి

– జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి సునంద

గద్వాల నడిగడ్డ,జనవరి 30 (జనం సాక్షి)
జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలో శుక్రవారం రైతు వేదికలో నీతిఆయోగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమంలో భాగంగా,జణూా సిడిపిఓ హేమలత అధ్యక్షతన అన్ని అంగన్వాడీ టీచర్‌లతో 27 గ్రామా పంచాయతీలోని 73 అంగన్‌వాడి సెంటర్‌ల సెక్టర్ స్థాయి సమావేశం నిర్వహించి, సంపూర్ణత అభియాన్ 2.0 కింద ప్రతిపాదించిన సూచికల అమలుపై విస్తృతంగా చర్చించగా, ముఖ్యంగా మొదటి నాలుగు సూచికలను 100 శాతం స్థాయిలో సాధించేలా అంగన్వాడీ టీచర్ లు సమన్వయంతో పని చేయాలని డి డబ్ల్యు ఓ సునంద స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐసిడిఎస్ కింద 6 నెలల నుండి 6 సంవత్సరాల పిల్లలకు క్రమం తప్పకుండా పోషకాహారం అందించడం,అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు అయిన పిల్లల కొలతలు సమర్థవంతంగా చేపట్టడం, ఉపయోగించగల టాయిలెట్లు కలిగిన అంగన్వాడీ కేంద్రాల శాతం పెంచడం,తాగునీటి సౌకర్యం కలిగిన అంగన్వాడీ కేంద్రాలను 100 శాతం స్థాయికి తీసుకెళ్లడంఈ నాలుగు సూచికలలో పోషన్ ట్రాకర్ లో నమోదు చేసి, 100 % సాధించటం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని తెలిపారు. గట్టు మండల అభివృద్ధి అధికారి చెన్నయ్య మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేస్తూ, తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ద్వారా లక్ష్యాలను సాధించాలని సూచించారు. సంపూర్ణత అభియాన్ 2.0 లక్ష్య సాధనకు కావలసిన మరుగు దొడ్ల నిర్మాణం, మంచి నీటి వసతి కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎంపీడీవో చెన్నయ్య, ఐసిడిఎస్ సిడిపిఓ హేమలత, సూపర్ వైజర్ లు సంధ్య,నాగరాణి,నీతి అయోగ్ కో ఆర్డినేటర్ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# శక్తి పీఠం అమ్మవారి ఆశీస్సులు పొందిన అభ్యర్థులు











నారాయణపేట జనవరి 30(జనం సాక్షి): నారాయణపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసే వివిధ పార్టీల అభ్యర్థులు శుక్రవారం పట్టణంలోని శక్తి పీఠం అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి పీఠాధిపతి శాంతానంద పురోహిత ఆశీస్సులు పొందారు. అనంతరం మున్సిపాలిటీకి వెళ్ళి ఆయా వార్డుల్లో ఆయా పార్టీల అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. ఆశీస్సులు పొందిన వారిలో 4వ వార్డు బిజెపి అభ్యర్థి కే. శ్వేతా సత్యయాదవ్, 6వ వార్డు బిజెపి అభ్యర్థిగా జి.మంజుల రాఘవేంద్ర రెడ్డి, 8వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి శిరీష చెన్నారెడ్డి, 1వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి గురు లింగప్ప, 15వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బండి రాజేశ్వరి, 1వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గజ్జలి బుగ్గప్ప ఉన్నారు. వీరంతా అమ్మవారి ఆశీస్సులు పొంది నామినేషన్ దాఖలు చేయడం విశేషం.

# బీఆర్ఎస్ 8వ వార్డు అభ్యర్థి భారతి సోమశేఖర్ నామినేషన్

సదాశివపేట జనవరి 30(జనం సాక్షి)
పురపాలక ఎన్నికల నేపథ్యంలో సదాశివపేట మున్సిపాలిటీ 8వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థిగా కొత్తగొల్ల భారతి సోమశేఖర్ శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా పట్టణంలోని సాయిబాబా గుడి సమీపంలోని తన స్వగృహం నుంచి కళాకారుల నృత్యాలు, మహిళలు బోనాలు, బతుకమ్మలతో అంగరంగ వైభవంగా ర్యాలీగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగుతూ అంబేద్కర్ విగ్రహం వద్దకు డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని ఎన్నికల అధికారులకు అధికారికంగా నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి మద్దతు ప్రకటించారు. మహిళలు, యువకులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరుకావడంతో ర్యాలీ పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి, మాజీ కార్పొరేటర్ సఫన్ దేవ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్, బిఆర్ఎస్ నాయకులు,మద్దతు దారులు,కాలనీ మహిళలు , తదితరులు పాల్గొన్నారు.





# 12వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా నాగేష్ జయలక్ష్మి నామినేషన్

**నాగర్ కర్నూల్ జనవరి 30 (జనంసాక్షి):**
మునిసిపాలిటీ పరిధిలోని 12వఅభ్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి గా నాగేష్ జయలక్ష్మి శుక్రవారం తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మునిసిపల్ ఎన్నికలలో తనను గెలిపించాలని వార్డు అభివృద్ధికి నిరంతరం పనిచేస్తానని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ తూప్రాన్ మండల స్థాయి క్రీడల్లో విద్యార్థినుల ప్రతిభా ప్రదర్శన



తూప్రాన్, జనవరి 30 (జనం సాక్షి): సీఎం కప్ – 2025 క్రీడల పోటీల్లో భాగంగా తూప్రాన్ మండల స్థాయిలో నిర్వహించిన కబడ్డీ, ఖోఖో పోటీల్లో ఎంజేపీటిబీసీడబ్ల్యూఆర్ఎస్ (గర్ల్స్), యెల్దుర్తి పాఠశాల విద్యార్థినులు అద్భుత ప్రతిభను కనబరిచి ప్రథమ బహుమతులు సాధించారు. మండల స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థినులు: ఏ. స్నేహలత, చే. స్ఫూర్తి, ఎస్. ప్రణతి, చే. అక్షయ, ఏ. రేఖ, చే. వైష్ణవి, డి. సంధ్య. అలాగే ఖోఖో పోటీల్లో ప్రథమ బహుమతి గెలుచుకున్న విద్యార్థినులు: ఎం. అశ్విని, బి. లావణ్య, ఎల్. శిరీష, ఐ. రిత్విక, ఎం. వైష్ణవి, ఆర్. ఆకాంక్ష, కె. నీరజ, పి. సహస్ర, జి. నాన్సీ. ఈ క్రీడా విజయాలకు పీఈటీ ఏ. భాగ్యశ్రీ శిక్షణ అందించగా, పాఠశాల సిబ్బంది కె. శ్రావంతి, పి. స్వాతి ప్రత్యేక సహకారం అందించారు. ఇదే సందర్భంలో 9వ తరగతి విద్యార్థిని బి. లావణ్య భువనేశ్వర్ (ఒడిశా)లో నిర్వహించిన 10వ సబ్ జూనియర్ నేషనల్ రగ్బీ ఛాంపియన్‌షిప్ – 2025లో పాల్గొని జాతీయ స్థాయిలో పాఠశాల ప్రతిష్టను పెంచింది. విద్యార్థినుల విజయాలపై పాఠశాల ప్రిన్సిపాల్ ఏఆర్‌కే వందన హర్షం వ్యక్తం చేస్తూ, క్రీడల్లో విద్యార్థినులు మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విజేతలను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

## విజేతలకు .. బహుమతులు

పాపన్నపేట, జనవరి 30 (జనంసాక్షి) :
పాపన్నపేట మండల స్థాయిలో నిర్వహించిన సీఎం కప్ పోటీలు అట్టహసంగా జరిగాయి. కబడ్డి పోటీల్లో మహిళా విభాగంలో పాపన్నపేట,పురుష విభాగంలో యూసుఫ్ పేట జట్లు విజేతలుగా నిలిచాయి. ఎంపీడీవో విష్ణువర్ధన్,తహసీల్దార్ సతీష్ కుమార్ చేతుల మీదుగా క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈసం దర్బంగా జడ్పీ ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్,పీడీ రమేష్,గ్రామ ఉప సర్పంచ్ సద్దామ్ హుస్సేన్,నాయకులు నరేందర్ గౌడ్,ఖలీమ్ మియా తదితరులు పాల్గొన్నారు.





## బాల్యవివాహాల నియంత్రణపై అవగాహన

మిడ్జిల్. జనవరి 30 (జనం సాక్షి)
మండలంలోని అల్లపురావు పల్లి గ్రామంలో డిస్టిక్ లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో శనివారం గ్రామ సర్పంచ్ మహీన్ జహంగీర్. అధ్యక్షతన బాల్య వివాహాల నియంత్రణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాలు చేయడం వలన జరిగే అనార్థాలతోపాటు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శీను వార్డు సభ్యులు, రమాదేవి, మైబమ్మ ,దశరథ మాజీ ఎంపిటిసి నరసింహ, అంగన్వాడి సూపర్వైజర్ అరుణ జ్యోతి. అంగన్వాడీ టీచర్లు రాణి. స్వాతి ,గౌసియా బేగం. ప్యార లీగల్ వాలంటీర్లు.ఎం బుచ్చిరెడ్డి నయూముద్దీన్, మిరియాల వేణుగోపాల్ ,వేణుగోపాల్ రెడ్డి. జిల్లా మహిళా శిశు వయోవృద్ధుల. వికలాంగుల సంక్షేమ శాఖ. జెండర్స్ స్పెషలిస్ట్. గీత. ఎస్ ఎఫ్ ఎల్. రశ్మిత పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డును పరిశీలించిన:ఎమ్మెల్యే వంశీకృష్ణ



అచ్చంపేట జనవరి 30 (జనం సాక్షి)
అమ్రాబాద్ మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులను పరిశీలించి పనులు శరవగంగా జరగాలని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎమ్మెల్యే రోడ్డు కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్ (సబ్) సందర్శించి మార్కెట్లో ఉన్న సమస్యలను చర్చించి మార్కెట్లోని అభివృద్ధి కార్యక్రమాలు తొందర్లో జరుగుతాయని ఇక్కడ ఉన్న సమస్య ప్రధానంగా కూరగాయల మార్కెట్, అన్ని రకాలుగా వ్యాపారాలను మార్కెట్లోనే కొనుగోలు చేసే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారశాలకు ఫర్నిచర్ పంపిణీ

### - అందజేసిన గ్రామ సర్పంచ్ సభావత్ రమేష్ నాయక్

వెల్దండ జనవరి 30 (జనంసాక్షి) :
వెల్దండ మండల పరిధిలోని పలుగుతండ ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల కోసం సర్పంచ్ సభావత్ రమేష్ నాయక్ కుర్చీలు బెంచిలు,మైక్ సెట్లను ఉప సర్పంచ్ అనిత పంత్ నాయక్ ఇంక గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులతో కలిసి ప్రధానోపాధ్యాయులు అందజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామంలోని విద్యా కోసం, గ్రామ అభివృద్ధి కోసం గ్రామంలో మౌలిక వసతులు మరింత మెరుగుపడేలా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో విద్యుత్ సదుపాయం ఏర్పాటు చేసి ఫ్యాన్లు, లైట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్, ఉప సర్పంచ్ అనిత పంతు, వార్డ్ సభ్యులు వెంకటయ్య, గోపాల్, శాంతి అంజ్య, శారద శ్రీను, సంతోష్, గ్రామ పెద్దలు ధర్మ, లాలు, బావోజీ బుచ్చ, ధోలి, టీచర్ పంతు పాల్గొన్నారు.



## మఖ్తల్ 16వ వార్డు బరిలో ఆలుకూరి పావని



మక్తల్, జనవరి 30 (జనంసాక్షి)
మఖ్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున టౌన్ ప్రెసిడెంట్ ఆలుకూరి రవికుమార్ తనయ ఆలుకూరి పావని కౌన్సిలర్‌గా ఎన్నికల బరిలో పోటీపడుతున్నారు. అందులో భాగంగా శుక్రవారం 16వ వార్డు నుంచి మద్దతు దారులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ రవికుమార్ మాట్లాడుతూ మంత్రి వాకిటి శ్రీహరి ఆశీస్సులతో 16 వార్డు నుంచి అన్ని వర్గాల ప్రజలు, అందరు నాయకులు, కార్యకర్తలు అందర్నీ కలుపుకొని పోయి మక్తల్ నియోజకవర్గంలో మంత్రి వాకిటి శ్రీహరి చేస్తున్న అభివృద్ధి పనులను ప్రతి ఇంటి గడపకు వెళ్లి వివరించడం తోపాటు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే మరిన్ని నిధులు తీసుకురావడం మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. మంత్రి వాకిటి శ్రీహరికి స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున అండగా నిలవాలని, అందులో భాగంగా 16వ వార్డులో సైతం కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన చేయి గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. నామినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గణేష్ కుమార్, శాలంబిన్ కుమార్, రంజాన్, రహీం, మహమ్మద్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత



### బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య

వెల్దండ జనవరి 30 (జనంసాక్షి) :
వెల్దండ మండల కేంద్రానికి చెందిన దాసపత్రి లక్ష్మీనారాయణ గారి భార్య సరస్వతి అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు అందజేశారు. కుటుంబం అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని కల్పించారు. అంతే కాకుండా కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లింగం ఎంపిటిసి చలిచీమల నిరంజన్,12 వ వార్డు మెంబర్ సిర్సనగండ్ల శేఖర్,4వ వార్డు మెంబర్ జంగిలి ఆనంద్,మాజీ సర్పంచ్ అంజయ్య,2 వ వార్డు మెంబర్ రంగనాథం, సీనియర్ నాయకులు గోపి,మట్ట రఘు గౌడ్,రవి కుమార్, వెంకటయ్య,అనిల్ కుమార్,రాములు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

### - గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్

వెల్దండ జనవరి 30 (జనంసాక్షి) :
వెల్దండ మండల కేంద్రానికి చెందిన దాసపత్రి సరస్వతి అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ మృతురాలి కుటుం బానికి సానుభూతి తెలుపుతూ మృత దేహానికి పూలమాల వేసి 5 000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బసన్మోని శ్రీను 2 వ వార్డు మెంబెర్ రంగానాథము గారు 6 వార్డ్ మెంబర్ మారేపల్లి శ్రీను 9 వార్డ్ మెంబెర్ ముదిగొండ రమేష్ 13 వార్డ్ మెంబెర్ పురుషోత్తం గారు కాంగ్రెస్ పార్టీ సీనియరు నాయకులు ఎండి అమీద్ మట్ట నిరజన్ గౌడ్ పిట్ల సుధాకర్ బద్కా రామకృష్ణ తుంగ శ్రీను మట్ట రవి గౌడ్ మట్ట శేఖర్ మట్ట మహేష్ ఈదూలపల్లి శ్రీను తదితురులు పాల్గొన్నారు.





## ఉమామహేశ్వర క్షేత్ర నిత్య అన్నదానంకు విరాళం

అచ్చంపేట జనవరి 30 (జనం సాక్షి)
శ్రీశైల ఉత్తర ద్వారంగా పిలవబడే శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులు భక్తులకు వసతులు సౌకర్యాలు, నిత్య అన్నదాన కార్యక్రమం మొదలగు అభివృద్ధి కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా వాస్తవ్యులు కృష్ణం శెట్టి భాస్కర్, నిర్మల దంపతులు వారి వివాహ వార్షికోత్సవ సందర్భంగా మహాశివరాత్రి సందర్భంగా పాదయాత్ర చేస్తున్నటువంటి భక్తులకు యాత్రికులకు నిత్య అన్నదానం నందు అన్నదాన కార్యక్రమమునకు రూపాయలు25,116 విరాళము ను ఆలయంలో అందజేశారు ఆలయము దాతల సహకారంతోటి భక్తులకు ఇంకా మరినీ సౌకర్యాలు చేస్తున్న ఆలయ చైర్మన్ బీరం మాధవ రెడ్డికి, కమిటీ సభ్యులకు, ఆలయం సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. సందర్భంగా వారిని దేవస్థానం తరపున గణపతి పూజ ఉమా దేవి కుంకుమార్చన అభిషేకం పూజా కార్యక్రమంల నిర్వహించి అర్చకులతో వేద ఆశీర్వాదం ఇప్పించి స్వామివారి శాలువతో వారినీ సన్మానించారు.

## బాత్రూం నిర్మాణానికి భూమి పూజ

మిడ్జిల్ జనవరి 30 (జనం సాక్షి)
మండలంలోని మసిగుండ్ల పల్లి గ్రామంలో పాఠశాల ఆవరణలో విద్యార్థుల సౌకర్యార్థం. శనివారం గ్రామ సర్పంచి గోధ శ్రీశైలం. ఉప సర్పంచ్ జనార్ధన్, పిఆర్ ఏఈ సత్య కృష్ణ ఆధ్వర్యంలో ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ద్వారా మంజూరైన నిధులతో బాత్రూం నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు గ్రామ సర్పంచ్ గోదా శ్రీశైలం అన్నారు. పాఠశాలలో విద్యార్థుల సౌలభ్యానికి అనుగుణంగా బాత్రూం నిర్మిస్తున్నట్లు ఆయన అన్నారు. ఇకపై ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లక్ష్మీ ఆంజనేయులు, బర్రె వెంకటయ్య, ప్రదీప్ రెడ్డి, శేఖర్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గాంధీ ఆశయ సాధనకు పునరంకితం కావాలి



**కాంగ్రెస్ కార్యాలయంలో గాంధీ వర్ధంతి**

**మహబూబ్ నగర్ టౌన్ జనవరి 30 (జనం సాక్షి):** జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మహాత్మాగాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధనకు అందరం పునరంకితం కావాలని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, సీనియర్ నాయకులు చంద్రకుమార్ గౌడ్, డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు బెక్కరి మధుసూదన్ రెడ్డి, బాలస్వామి, బ్రహ్మయ్య, సుభాష్ ఖత్రీ తదితరులు పాల్గొన్నారు.

**మహాత్మా గాంధీకి ఘన నివాళులు**



**మిడ్జిల్, జనవరి 30 (జనం సాక్షి)** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు శ్రీ ఎన్నం సత్యనారాయణ గుప్తా ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ ఎడ్ల శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గాంధీజీ కాలు కన్నా గ్రామాలను అభివృద్ధి. చేసే విషయంలో , ప్రతి ఒక్కరూ బాధ్యతగా కలిసి రావాలని. సూచించారు. బీజేపీ మండల అధ్యక్షులు నరేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కృష్ణ, నర్సింహా, జహీర్, శ్రీను, విజయ్, మూర్తి, జహంగీర్, రాఘవేంద్ర, రమేష్, సింహాయ్య, భద్రయ్య, లింగం. వివిధ పార్టీల. నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**గుండాల గ్రామంలో గాంధీజీ వర్ధంతి**

**- ప్రజల సహకారంతోనే కుష్టు వ్యాధి నివారణ సాధ్యం : వైద్యాధికారి సింధు**

**వెల్దండ జనవరి 30 (జనంసాక్షి) :** ప్రజలందరి సహకారంతోనే కుష్టు వ్యాధి నివారణ సాధ్యమవుతుందని వైద్యురాలు సింధు అన్నారు. మండలంలోని గుండాల గ్రామంలో మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా సర్పంచ్ శిరీష ఆధ్వర్యంలో 'స్పర్శ్'కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి వాణి, పర్యవేక్షకులు మురళీకృష్ణ, మనోజ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ, ఆరోగ్య కార్యకర్తలు మధుసూదన్ రెడ్డి, జహంగీర్ బి, ఆశా కార్యకర్త సుజాత, గ్రామస్తులు పాల్గొన్నారు.



**జూపల్లిలో ఘనంగా గాంధీజీ వర్ధంతి**

**చారకొండ, జనవరి 30: (జనంసాక్షి)** మండలంలోని జూపల్లిలో స్వాతంత్ర సమరయోధుడు మహాత్మాగాంధీ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గాంధీ యువజన అధ్యక్షుడు నాయిని పరంజ్యోతి,ఉపాధ్యక్షుడు వెంకటేశ్, శేఖర్ గౌడ్,మైబుయాదవ్,బ్రహ్మచారి,మల్లేశ్, సురేశ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# స్క్రూటినీలో తిరస్కరణకు గురైతే అప్పీల్ చేసుకోవచ్చు

టెలికాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. స్క్రూటినీ సందర్భంగా ఎలాంటి విషయాలను పరిశీలించాలి,గదిలోకి ఎంతమందిని అనుమతించాలి అనే విషయాలను వివరించారు.స్క్రూటినీ సందర్భంగా తిరస్కరణకు గురైన అభ్యర్థులు ఫిబ్రవరి ఒకటవ తేదీన ఆర్డీఓకు అప్పీల్ చేసుకోవాల్సి ఉంటుందని తెలియచేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓ లు, ప్రత్యేక అధికారులు టెలికాన్ఫరెన్స్‌లో ఉన్నారు. ఓట్ల కౌంటింగ్ కోసం పక్కా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, ఓట్ల కౌంటింగ్ కోసం పక్కా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ ఆత్మకూరు, అమరచింత లోని మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల కేంద్రాల్ని సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిటర్నింగ్ అధికారులు పబ్లిష్ చేసిన ఎన్నికల నోటీస్ ఫామ్ 1 పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణకు నేడు చివరి రోజు అని ఇంక నామినేషన్ వేయాల్సిన వారు ఉంటే ఐదు గంటల లోపు వచ్చి వేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నామినేషన్ల స్వీకరణలో నిబంధనలు ఖచ్చితంగా పాటిం చాలని, స్వీకరించిన నామినేషన్లను ఎప్పటికప్పుడు 'టి-పోల్' (టి పోల్) వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని సూచించారు. హెల్ప్ డెస్క్ లో నామినేషన్లు వేయడానికి వచ్చేవారికి కావాల్సిన సమాచారాన్ని అందించాలని సూచిం చారు. ఓటర్ జాబితాను కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు.

**కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ పరిశీలన**

ఆత్మకూరు పురపాలికకు సంబంధించి ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, అమరచింత పురపాలికకు సంబంధించి అమరచింత ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామగ్రి పంపిణీ, సేకరణ, ఓట్ల లెక్కింపు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల



విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కొరకు ఫిబ్రవరి 9వ తేదీ సాయంత్రంలోగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. రూట్ల వారీగా టెంట్లు వేసి వార్డుకో టేబుల్ చొప్పున ఏర్పాట్లు చేయాలని సూచించారు. విశాల ప్రదేశంలో సులువుగా అర్థమయ్యేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలో అవసరమైన అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పటిష్టమైన బారికేడ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌ను స్వయంగా పరిశీలించి, భద్రతా పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, డీఎస్పీ వెంకటేశ్వర్లు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# నాగర్ కర్నూల్‌లో నామినేషన్ల జోరు

పువ్వు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఇంచార్జి దిలీప్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేందర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య ఆంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్లు సుధాకర్ రెడ్డి, నారాయణ చారి, శ్రీశైలం, టౌన్ అధ్యక్షుడు ప్రమోద్ కుమార్, జిల్లా ఆఫీస్ సెక్రటరీ సి. చందు, జిల్లా కోశాధికారి రాజా రామేశ్వరరావు, జిల్లా కార్యదర్శి చంద్రకళ, మాజీ జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజా వర్ధన్ రెడ్డి, మండలాధ్యక్షులు చిన్నారెడ్డి యశ్వంతు, శ్రీరాములు ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి. బొట్టు శ్రీను, సత్యనారాయణ వెంకటేష్, కౌన్సిలర్ అభ్యర్థులు తెప్ప విష్ణు యాదగిరిరావు, రాధారెడ్డి, శ్రీనాథ్ గౌడ్ పోతుల మమత, నెష రుద్రమ్మ, సౌజన్య, రాము, బిజెపి నాయకులు కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు.

# తప్పులకు ఆస్కారం లేకుండా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు

సంవత్సరం జనరల్ 8983 మంది, ఒకేషనల్ 1876 మంది మొత్తం 10,859 మంది, రెండవ సంవత్సరం జనరల్ 9169, ఒకేషనల్ 1856 మంది విద్యార్థులు, మొత్తం 11,025 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ఫిబ్రవరి 25 వ తేదీ నుండి మార్చి 13వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలో వి.సి. సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ విషయమై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫిబ్రవరి 25 నుండి మార్చి 13 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయని తెలిపారుఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయని తెలిపారు. పిబ్రవరి 2 వ తేదీ నుండి పిబ్రవరి 21 వరకు 34 కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు,మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించటం జరుగుతుందని ఆమె తెలిపారు. ఇంటర్ మొదటి,రెండవ సంవత్సరం పరీక్షల కోసం 35 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 17, తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాలలో 1, తెలంగాణ మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాలలో 2, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో 15 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు పలు సూచనలను, ఆదేశాలను జారీ చేస్తూ...పరీక్షల సందర్భంగా 144 వ సెక్షన్ విధించాలని, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రం చుట్టూ జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షలు నిర్వహించే ఫిబ్రవరి 25 నుండి మార్చి 13 వరకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఇవ్వాలని, సీసీ కెమెరాల మధ్య పరీక్షలు నిర్వహించనున్నందున విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. అదేవిధంగా పరీక్షల సమయంలో పరీక్ష కేంద్రాల లో తాగునీరు, లైటింగ్, ఫర్నిచర్, ఫ్యాన్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో నగర, పట్టణ ప్రాంతాలలో, మండలం లలో పారిశుధ్యం నిర్వహణకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఫస్ట్ ఎయిడ్, ఏఎన్ఎం లను, మందులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ఆర్టీసీ అధికారులు గ్రామీణ ప్రాంతం నుండి అలాగే పట్టణ ప్రాంతాలలో సరైన బస్సులు నడపాలని, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. పోస్టల్ అధికారులు ప్రశ్నపత్రాలు భద్రంగా డిపాజిట్ చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ ప్రశాంతంగా నిర్వహించేలా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సంబంధిత శాఖల అధికారులను కోరారు. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పరీక్షలను సవ్యంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. పరీక్షా కేంద్రం లోకి ఎవరికి సెల్ ఫోన్ లు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారిణి కౌసర్ జహాన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్, ఆర్టీసీ, సమాచార, పోస్టల్, అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినిగించుకోవాలని ఏలాంటి గొడవలకు తావులేకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగేందర్, చేర్యాల సిఐ బానోతు రమేష్, ఎస్సై వేముల నవీన్, కొమురవెల్లి ఎస్ఐ తోట మహేష్, పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృత దేహం లభ్యం

హత్నూర, జనవరి 30 (జనం సాక్షి) సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం బోర్పట్ల గ్రామ శివారులో గల చెరువులో శుక్రవారం ఓ గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యమైందని ఎస్ఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు. చెరువులో నీటిపై తేలియాడుతున్న



మృతదేహాన్ని చూసిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి వెళ్లి చూడగా అక్కడ ఓ వ్యక్తి మృతదేహం నీటిపై తేలియాడుతూ కనిపించిందన్నారు.మృతుని వయసు సుమారు (40) ఉంటుందన్నారు.మృతదేహంపై అండర్ వేర్ మాత్రమే ఉందని,ప్యాంటు,షర్ట్,బనియన్,చెప్పులు ఘటనా స్థలానికి సమీపంలో పడి ఉన్నాయని వారన్నారు. మృతుని సంబంధీకులు ఎవరైనా ఉంటే హత్నూర పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని వారు సూచించారు.

## శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు విరాళం

**- ప్రముఖ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి**



సిద్దిపేట, జనవరి 30 (జనం సాక్షి)
సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం కిస్టాపూర్ గ్రామంలో నిర్వహించనున్న శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని వంగ రాజేశ్వర్ రెడ్డి తరపున అల్లీపూర్ సర్పంచ్ కుంబాల మణెమ్మ (చంద్రశేఖర్) శ్రీ సమ్మక్క సారల మ్మ జాతర నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ,జా తర కమిటీ సభ్యులు మాట్లాడుతూ, జాతర విజయవంతంగా నిర్వహించేం దుకు అందించిన సహాయానికి వంగ రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపీటీసీ గొల్లపల్లి లచయ్య,మాజీ ఏఎంసి డైరెక్టర్ ఎర్ర వెల్లి ముత్తయ్య, రాజు,మూర్తి పరిశరములు, అనిల్,వార్డు సభ్యులు ఆంజనే యు లు, నవీన్, బాబు,శ్రీకాంత్,కమలాకర్,ఐలయ్య,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## 19వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా పట్లూరి రోజా నాగరాజ్ గౌడ్ నామినేషన్

సదాశివపేట జనవరి30( జనం సాక్షి)
సదాశివపేట మున్సిపల్ పరిధిలోని 19వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా పట్లూరి రోజా నాగరాజ్ గౌడ్ స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల అధికారులకు నామినేషన్ దాఖలు సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్లూరి నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ తనకు మరోసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే వార్డును మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.



## 'క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం వికాసం'

**ఎంఈఓ నరేందర్, ఎంపీడీఓ ప్రణయ్, ఎస్ఐ నవీన్**





చేర్యాల (జనంసాక్షి) జనవరి 30 :
క్రీడలతోనే సంపూర్ణమైన ఆరోగ్యం వికాసం లభిస్తుందని చేర్యాల మండల విద్యాశాఖ అధికారి బైర నరేందర్, ఎంపీడీవో అనభేరి ప్రణయ్ కుమార్,ఎస్ఐ నవీన్,ఎంపీఓ సుధీర్, గురుకుల ప్రిన్సిపల్ వెంకటాద్రి లు అన్నారు. శుక్రవారం మండల స్థాయి సీఎం కప్ రెండో రోజు క్రీడోత్స వాల కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాజ్యోతిన వెలిగించి అట్టహాసంగా ఆరంభిం చారు. మొదటి రోజు గర్ల్స్ కబడ్డీ ఖోఖో, వాలీ బాల్ లో అథ్లెటిక్స్ 400 పరుగు పందాలను నిర్వహించారు. నేడు బాయ్స్ కు నిర్వహించి ముగింపు చేసి బహుమతులు ప్రధానం చేయ నున్నట్లు ఎంఈఓ నరేందర్ తెలిపారు. ఈ క్రీడోత్సవాల్లో పీడీలు రమేశ్వర్ రెడ్డి, కిషన్, సంతోష్, ఎంఆర్ మూర్తి, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ముగిసిన నామినేషన్ల పర్వం..

**223 మంది అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ**




సదాశివపేట జనవరి 30(జనం సాక్షి)
సదాశివపేట మున్సిపాలిటీలో ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ముగిసింది. పట్టణంలోని 26 వార్డుల స్థానాల ఎన్నికకు ప్రభుత్వం ఈనెల 28వ తారీఖున నోటిఫికేషన్ జారీ చేయగా, మూడు రోజులుగా నామినేషన్ల పర్వం కొనసాగగా, శు క్రవారం చివరి రోజు ముగిసింది. సదాశివపేట మున్సిపాలిటీ పరిధిలో 26 వార్డుల కౌన్సిలర్ స్థానాలకు మొత్తం 223 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు.

## మున్సిపల్‌లో ముగిసిన నామినేషన్ల ప్రక్రియ




**అన్ని వార్డులకు 85 నామినేషన్లు**

**చేర్యాల మున్సిపల్ కమిషనర్ నాగేంద్ర కుమార్**

చేర్యాల (జనంసాక్షి) జనవరి 30 : చేర్యాల మున్సిపల్ లో నామినేషన్ ల ప్రక్రియ శు క్రవారంతో ముగిసింది. ఒకటో వార్డులో 06, రెండవ వార్డులో 04, మూడవ వార్డులో 07, నాలుగవ వార్డులో 05, ఐదవ వార్డులో 05, ఆరవ వార్డులో 05, ఏడవ వార్డులో 04, ఎనిమిదవ వార్డులో 07,తొమ్మిదో వార్డులో 04, పదవ వార్డులో 04, పదకొండవ వార్డులో 06, పన్నెండవ వార్డులో 02 వేయగా మొత్తం 85 నామినేషన్ లు వచ్చినట్లు కమిషనర్ నాగేందర్ అధికారికంగా ప్రకటించారు.

## 16 వార్డులలో 271 నామినేషన్లు

తూప్రాన్ జనవరి 30 (జనం సాక్షి):
మున్సిపల్ నామినేషన్లు రోజున కాంగ్రెస్ ,బిఆర్ఎస్ బిజెపి పార్టీలు ప్రజలు అభిమానులతో భారీ ఎత్తున ర్యాలీలు నిర్వహించి నామినేషన్ లు వేశారు గత రెండు రోజులలో నామినేషన్ వేసిన ప్పటికీ వెలివేషన్ లు ఏమైనా తప్పులు అవకాశం ఉంటుందని ఆలోచించు భారీ ఎత్తున భారీ ర్యాలీలతో నామినేషన్ వేశారు బి ఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ మూడు పార్టీలు పూట పోటీలు నిర్వహించి నామినేషన్ వేశారు బిజెపి జిల్లా ఇన్చార్జి ప్రముఖ జర్నలిస్టు సంగప్ప ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహిం చారు. నాలుగో వార్డ్ నుండి ఎస్టీకి చెందిన రాథోడ్ జైపాల్ నాయక్ , ఎనిమిదవ వార్డు నుండి బొడ్డు రాధా శ్రీనివాస్, 13వ వార్డు నుండి నందాల రాధిక



శ్రీనివాస్ పగవాడునుండి బిజెపి తరపున లక్ష్మి మల్లేష్‌లు ర్యాలీలతో నామినేషన్ వేశారు మూ డు రోజుల నామినేషన్లు16 వార్డులలో కాంగ్రెస్ నుండి 89బిఆర్ఎస్91 బిజెపి47 బీఎస్పీ ఏడు ఏఐ ఎం ఐఎం 8 ఇండిపెండెంట్ 29 మొత్తం 271 మంది నామినేషన్ వేసినట్టు కమిషనర్ గణేష్ రెడ్డి తెలి పారు. నామినేషన్ ప్రక్రియను పరిశీలించడానికి ఎన్నికల అబ్జర్వర్ కిరణ్ కుమార్ పర్యటించారు.

## జిల్లాలో అత్యధిక మున్సిపాలిటీలను బిజెపి కైవసం చేసుకుంటాం



**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెదక్ జిల్లా ఇంచార్జ్ సంగప్ప..**

తూప్రాన్ జనవరి 30 (జనం సాక్షి):
మెదక్ జిల్లాలో అత్యధిక మున్సిపాలిటీలను కౌన్సిలర్ అభ్యర్థులను భారతీయ జనతా పార్టీ గెలుచుకుంటుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెదక్ జిల్లా ఇన్చార్జి ప్రముఖ జర్నలిస్ట్ డాక్టర్ సంగప్ప పేర్కొన్నారు. శుక్రవారం తూప్రాన్ లో 16 వార్డుల బిజెపి అభ్యర్థుల నామినేషన్ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు నర్సాపూర్ చౌరస్తా నుండి మున్సిపల్ వరకు అల్లాపూర్ బ్రాహ్మణపల్లి పడాలపల్లి తాత బాపనపల్లి తూప్రాన్ కు చెందిన సుమారు 1000 మంది కార్యకర్తలు నాయకులు భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్లు దాఖలు చేశారు అనంతరం సంఘప మాట్లాడుతూ కేరళలో భారతదేశానికి గుండెకాయ ముంబైలో సైతం అన్ని కార్పొరేషన్లు భారతీయ జనతా పార్టీ ఇటీవల కైవాసం చేస్తుందని తెలంగాణలో సైతం భారతీయ జనతా పార్టీ వైపే యువత చూస్తున్నారని తూప్రాన్ లో కూడా అత్యధిక స్థానాలు గెలుచుకొని మున్సిపల్ పీఠంపై కాషాయ జెండా ఎగరవేస్తామని ఆయన ఆశాభవాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రహరీ సందీప్ సాయి, మెదక్ పార్లమెంట్ కన్వీనర్ వర్గంటి రామ్మోహన్ గౌడ్, మున్సిపల్ కన్వీనర్ నత్తి మల్లేష్ ముదిరాజ్, మాజీ వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, ఇన్చార్జీలు గోవింద్, సంతోష్ రెడ్డి, తాటి విట్టల్, దుర్గా యాదవ్ జమాల్పూర్ నర్సోజి జంగంపేట సాయిబాబా గౌడ్, స్వర్గ మురళి, సంఖ్య యాదగిరి, మున్సిపల్ శాఖ అధ్యక్షులు జానకిరామ్ గౌడ్, పోతరాజు నాగరాజు, ప్రధాన కార్యదర్శి,శరత్, రాకేష్ సంపత్, డాక్టర్ వంశీ, మన్నె సాయి, తత పపనపల్లి అశోక్, మల్లేష్ యాదవ్, కే నవ్య శ్రీ పాల్గొన్నారు.

# సమ్మక్క సారాలమ్మలకు భక్తుల ప్రత్యేక పూజలు

## అమ్మవార్లను దర్శించుకున్న సుహాసిని రెడ్డి





శివ్వంపేట జనవరి 30 జనంసాక్షి ఆది పరాశక్తుల ప్రతిరూపమే సమ్మక్క సారాలమ్మ లని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి అన్నారు. శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్ల గ్రామ శివారులోని అటవీప్రాంతంలో గద్దేలపై కొలువైన సమ్మక్క సారాలమ్మల నాలుగు రోజుల జాతర వేడుకల్లో భాగంగా శుక్రవారం అమ్మవార్ల ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బందారి గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, పార్టీ నాయకులు రాధాకృష్ణ, శ్రీశైలం, శ్రీనివాస్ గౌడ్, ముఖ్య నాయకులతో కలిసి ఆమె అమ్మవార్ల ను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తుల కొంగు బంగారమై నిలిచి గద్దెల నెక్కిన శక్తి స్వరూపలే సమ్మక్క సారలమ్మలు అన్నారు. ఆ అమ్మవార్లు సమస్త లోకాన్ని చల్లని చూపుతో చూడాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవార్లను మొక్కుకున్నానన్నారు. అంతకుముందు ఆమె అమ్మ వార్లను బెల్లం సమర్పించగా, అమ్మవార్ల గద్దెల నిర్వాహకులు శశికళ నరసింహులు దంపతులు శాలువాలతో సుహాసిని రెడ్డిని, పార్టీ నాయకులను ఘనంగా సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవారత్న అవార్డు గ్రహిత, బీసీ నాయకులు, బందారి గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, రాధాకృష్ణ, శ్రీశైలం, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

**వనంలో జన జాతర వనదేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి**

శివ్వంపేట, జనవరి 30 జనంసాక్షి: వనదేవతల దీవెనలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్ల గ్రామ శివారులో గత 8 సంవత్సరాల నుంచి నగరంలోని షాపూర్ నగర్‌కు చెందిన శశికళ నర్సింలు దంపతులు గద్దెలను ఏర్పాటు చేసి ప్రతియేటా మేడారం నుంచి కుంకుమ, బరిణీ తీసుకువచ్చి ఇక్కడ పూజలు చేస్తూ, మేడారానికి ఏ మాత్రం తీసి పోకుండా ఇక్కడ కూడా అద్భుతంగా మినీ మేడారం జాతర ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తారు. అమ్మవారు జాతర బ్రహ్మోత్సవాలల్లో భాగంగా శుక్రవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి వనదేవతలైన సమ్మక్క, సారలమ్మ గద్దేలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు ప్రసాదం అందజేశారు. ఈ ప్రాంతంలో సమ్మక్క సారాలమ్మ అమ్మవార్లను నిలుపడం పట్ల ఎమ్మెల్యే వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నగొట్టిముక్ల సర్పంచ్ నారాయణరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, సీనియర్ నాయకులు సంతోష్ రెడ్డి, రాజేందర్, భిక్షపతి, మహేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్, నాయకులతో భక్తులు, తదితరులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

# నామినేషన్ కేంద్రాల వద్ద బందోబస్తు



మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 30 (జనం సాక్షి):
మున్సిపల్ ఎన్నికల మూడవ రోజు నామినేషన్ ప్రక్రియ సందర్భంగా రామాయంపేట్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బందోబస్తును జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు శు క్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మెదక్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో 75 వార్డులకు 150 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో అందులో 21 సమస్యాత్మక ప్రాంగణాలను గుర్తించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 4 ఎస్ఎస్‌టీలు, 4 ఎఫ్ఎస్‌టీలు తనిఖీలు చేపడుతున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో సుమారు 500 మంది పోలీసు సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలతో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎవరైనా ఎన్నికల సమయంలో కావాలని సమస్యలు సృష్టించేందుకు ప్రయత్నిస్తే, వారిపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. అదేవిధంగా రామాయంపేటలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును కూడా పరిశీలించారు. డబ్బు, మద్యం, బహుమతుల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయడం చట్టవిరుద్ధమని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. అక్రమంగా మద్యం విక్రయం, పంపిణీ చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు చేపడుతామని తెలిపారు. ఎన్నికల సమయంలో అధికారుల లిఖితపూర్వక అనుమతి లేకుండా ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, అలాగే మైక్ సెట్లు లేదా శబ్ద కాలుష్యం కలిగించే పరికరాలు వినియోగించరాదని స్పష్టం చేశారు. రూ.50,000/- కంటే ఎక్కువ నగదు తరలించాలంటే తప్పనిసరిగా సరైన ఆధారాలు చూపించాలని, లేకపోతే నగదు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. సోషల్ మీడియా వేదికగా తప్పుడు వార్తలు, రెచ్చగొట్టే సందేశాలు, ద్వేషపూరిత వ్యాఖ్యలు ప్రచారం చేస్తే సైబర్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో అల్లర్లు సృష్టించే అవకాశం ఉన్నవారు, గతంలో నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్లను ముందుగానే గుర్తించి, సుమారు 1200 మందిపై ముందస్తుగా బైండోవర్ చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎస్ఐలు బాలరాజ్, రాజేష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# నర్సాపూర్లో కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా ర్యాలీలో ఎంపి

మెదక్, జనవరి 30 (జనం సాక్షి): నర్సాపూర్ మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులు చివరి రోజైన శుక్రవారం నామినేషన్లు దాఖలు చేశారు. ఈ ర్యాలీలో ముఖ్యఅతిథిగా మెదక్ ఎంపీ శ్రీ రఘునందన్ రావు గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్, జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్ , నర్సాపూర్ మున్సిపల్ బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు, రాష్ట్ర నాయకులు, బిజెపి జిల్లా నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# మగ్దూంపూర్‌లో పశు వైద్య శిబిరం



శివ్వంపేట జనవరి 30 జనంసాక్షి : ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డా. జె. సంధ్యా రాణి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పశువైద్య అలాగే పశు సంవర్ధక శాఖ, జిల్లా పశు గణాభివృద్ధి శాఖలు మండల పరిధిలోని మగ్దూంపూర్ గ్రామంలో పశువుల కు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం ద్వారా మొత్తం 61 పశువులు, 15 దూడలు, 200 గొర్రెలకు వారు చికిత్సలు చేశారు. అదేవిధంగా ఎలాంకో కంపెనీ ప్రతినిధి యాదగిరి రైతులకు పశువుల సంరక్షణ, వాటి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీవీసీ కొడిపల్లి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. ఫర్హీన్ ఫాతిమా, వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ రమాదేవి, గోపాలమిత్ర సూపర్వైజర్ సత్యనారాయణ, గోపాలమిత్ర గోపాల్ రైతులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

చేర్యాల (జనంసాక్షి) జనవరి 30 : బడుగు బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోట వెంకట్ స్వామి అన్నారు. శుక్రవారం మండలంలోని పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన జింకల మల్లేశం కు రూ. వారి ఇంటి వద్దకు వెళ్లి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కత్తుల ప్రభాకర్ రెడ్డి, చెలుకల కమలాకర్ రెడ్డి, జింకల మోహన్, పెద్ద ఉట్ల మహేందర్ రెడ్డి, లింగంపల్లి గౌరయ్య, కొక్కొండ రాములు,యూత్ అధ్యక్షుడు లింగంపల్లి సురేష్, దుబ్బాక నగేష్, సోషల్ మీడియా పర్శరాములు,కొక్కొండ నరేష్, ల్యాగల సందీప్, ఎర్రమైన కనకయ్య, వహీద్ ఖాన్, జింకల బుచ్చయ్య, దుబ్బాక రాములు, పాల్గొన్నారు.





## ఉచిత క్యాన్సర్ ఆరోగ్య శిబిరం అభినందనీయం

- మున్సిపల్ చైర్మన్ మంజుల-రాజనర్స్

సిద్దిపేట, జనవరి 30 (జనం సాక్షి)

సిద్దిపేట పట్టణంలోని లోహిత్ సాయి సూపర్ స్పెషాలిటీ చైర్మన్ డాక్టర్ భాస్కర్ అమిరిశెట్టి, మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం లోహిత్ సాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆవరణలో ఉచిత క్యా న్సర్ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, వైస్ చైర్మన్ కనకరాజు ప్రారంభించి మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంలో లో లోహిత్ సాయి హాస్పిటల్ సేవల అభినందనీయమని, పేదలకు ఈ ఉచిత శిబిరాలు ఉపయోగపడతాయని అన్నారు. వైద్య శిబిరంలో మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ శ్రీ వల్లి డాక్టర్ మహేష్,డాక్టర్ మేఘన, డాక్టర్ వినయ్ కుమార్ మొదలైన వైద్యులు సుమారు 500 పైచిలుకు రోగులను పరీక్షించి అందులో 160 యువస్సి స్కాన్స్ 30 కి పైన మమోగ్రఫి 10 పాప్స్ మియర్, 120 2 డికోస్ పరీక్షలను చేశారు. ఈ వైద్య శిబిరంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శైలజ భాస్కర్ మేనేజర్లు చంద్రశేఖర్,శ్రీధర్, శ్వేత సంతోష్, రమేష్, మల్లారెడ్డి నారాయణ మేనేజర్ మల్లారెడ్డి హాస్పిటల్ పిఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

సంగారెడ్డి టౌన్ జనవరి 30 (జనం సాక్షి)

సంగారెడ్డి మండలంలోని పసల్వాది గ్రామ శివారులో శుక్రవారం స్కూటీ బస్సు ఢీకొని యువకులు సత్యనారాయణ 20 ప్రమాద స్థలంలోని మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు సంఘటన స్థలానికి పోలీసులు ప్రమాద స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలిపారు. అల్లాదుర్గం మండలం ముస్లాపూర్ గ్రామం కు చెందిన వ్యక్తులుగా గుర్తించారు. సంగారెడ్డికి ముస్లాపూర్ నుండి సంగారెడ్డికి వస్తున్న సమయంలో ఫసల్ వాది శివారులో ఎదురుగా వస్తున్న స్కూటికి ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో స్కూటీపై ఉన్న సత్యనారాయణ, కుమార్ స్నేహితులు వస్తుండగా సత్యనారాయణ తీవ్ర గాయాలై ప్రమాదవ స్థలంలోనే మృతి చెందాడు కుమార్ తీవ్ర గాయాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఆర్టీసీ డ్రైవర్ పై కేసు నమోదు చేసామని రూరల్ ఎస్సై మధుసూదన్ రెడ్డి తెలిపారు పోస్టుమార్టం మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు లేచాను గాయపడిన వ్యక్తికి ప్రభుత్వాసుపత్రిలో పొందుతున్నారని తెలిపారు.



## అంగరంగ వైభవంగా శ్రీ సమ్మక్క -సారాలమ్మ జాతర



శుక్రవారం సూర్యోదయమునకు ముందే నిద్ర లేచి కోనేరు ల వద్ద పుణ్య స్నానాలు ఆచరించి కోళ్లు, కొబ్బరికాయలతో ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. తమ పిల్లా, పాపలను చల్లంగా చూడు తల్లి అని అమ్మవార్లను వేడుకున్నారు. రెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ పవిత్ర జాతర లో భక్తులు కోరుకున్న కోరికలు తీరి తమ పిల్లా, పాపలను చల్లంగా చూడు తల్లి అని వేడుకున్నారు. జాతర లో ఆయా గ్రామాల జాతర కమిటీ ల ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు సమకూర్చారు. క్యూ లైన్ల వద్ద, అలాగే అమ్మ వార్ల చుట్టూ కమిటీ సభ్యులు పర్యవేక్షణ చేస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసారు. అలాగే పోలీస్ లు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రత చేపట్టారు. ఈ దర్శనం కార్యక్రమాలల్లో ఆయా గ్రామాల సర్పంచ్ లు కొమురయ్య, జీవన్ రెడ్డి, బోయిని సంపత్ జాతర కమిటీ ల అధ్యక్షులు, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో హాజయ్యారు.

## నేడు మండలంలో విద్యుత్ అంతరాయం

చిలప్ చేడ్,30జనవరి జనంసాక్షి : మండల పరిధిలోని చండూరు గ్రామ శివారులో 33ఖఎ కెవి లైన్ వర్క్స్ కరణంగా నేడు 31.01.2026 రోజున మండలంలో విద్యుత్ అంతరాయం కలుగుతుందని మండల విద్యుత్ అధికారి రాకేష్ తెలియజేశారు ఆయన మాట్లాడుతూ 33 కేవీ చిట్కుల్ ఫీడర్ ఉదయము 11:00 గంటల నుండి 2:00 గంటలకు వరకు విద్యుత్ సరఫర నిలిపివేయబడునని, అందువల్ల 33కేవీ శీలంపల్లి అలాగే 33 కేవీ గంగారం సబ్ స్టేషన్ లకు ఉదయం 11:00గం నుండి మధ్యానం 2:00 గంటలు వరకు విద్యుత్ సరఫర నిలిపివేయబడు తుందని మండల విద్యుత్ అధికారి రాకేష్ అన్నారు. తిరిగి 3 గం.వ్యవసాయ రైతులకు పరిహారం ఇవ్వబడునన్ని ఆయన అన్నారు.

## నర్సాపూర్ 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీధర్ గుప్తా నామినేషన్



మెదక్, జనవరి 30 (జనం సాక్షి): నర్సాపూర్ పట్టణంలోని 9వ వార్డు నుండి పైడి శ్రీధర్ గుప్తా నామినేషన్ దాఖలు చేశారు. మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి ఆశీర్వాదాలతో చైతన్యపురి కాలనీ నుండి ఎడ్ల బండిపై ఊరేగింపుగా బయలుదేరి కాంగ్రెస్ పార్టీ నుండితొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్గా నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు శ్రీధర్ గుప్తా అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అధికారులు ప్రజా ప్రతినిధుల సమన్వయంతోని గ్రామాల అభివృద్ధి

వెల్దుర్తి జనవరి 30 జనం సాక్షి

అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులురాలు బాలయ్య గారి సంధ్యారామకృష్ణ రావు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్పంచ్ల పరిచయ వేదిక కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి ఎమ్మార్వో శ్రీనివాస్ నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వెల్దుర్తి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలంటే ప్రజా ప్రతినిధుల అవసరం ఎంతైనా ఉంటుందని ఎంపీడీవో ఉమాదేవి తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు పూర్తిగా అందాలంటే సర్పంచులు క్రియాశీలక పాత్ర పోషించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆమె తెలిపారు. రానున్న రోజుల్లో అధికారులు ప్రజాప్రతినిధులు కలసి పనిచేస్తే మండలంలో మంచి ఫలితాలు ఉంటాయని ఆమె తెలిపారు.

## సెహగల్ ఫౌండేషన్ ద్వారా మాదూరు జిల్లా పరిషత్ పాఠశాల పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవం



చిన్న శంకరం పేట జనవరి 30 (జనం సాక్షి)

మండలంలోని మాదూరు గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన పాఠశాల పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా దాతలు శ్రీ అనుప్ మాతూర్ మరియు శ్రీమతి ప్రీతి మాతూర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తరగతి గదులు మరమ్మతు పనులు డ్రింకింగ్ వాటర్, హ్యాండ్ వాష్ స్టేషన్, డైనింగ్ హాల్ ప్రహరీ గోడ బాలురు, బాలికల టాయిలెట్లు మరమ్మతులు డిజిటల్ లైబ్రరీ సదుపాయం గేట్ రిపేర్ పనులు దాతలు స్వయంగా పరిశీలించి మరమ్మత్తులు చేసినందుకు గ్రామ తరపున సెహగల్ ఫౌండేషన్ సంస్థకు గ్రామ సర్పంచ్ దివ్యా లింగం గౌడ్ ధన్యవాదాలు తెలియజేశారు దాతలు అనుపమతూర్, ప్రీతిమాతూర్ ల చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మాదూరు గ్రామ సర్పంచ్ దివ్య లింగ గౌడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాములు, వీడిసి సభ్యులు శ్రీ విశ్వం శర్మ సెహగల్ ఫౌండేషన్ తెలంగాణ ప్రోగ్రాం లీడ్ శ్రీ నీరజ్ కుమార్ దుబే, సీనియర్ ఇంజనీర్ శ్రీ మల్లికార్జున అడ్మిన్ మేనేజర్ శ్రీ బాలరాజ్ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకోవాలి



– వరంగల్ హైవేపై బిఆర్ఎస్ శ్రేణుల రాస్తారోకో

నంగునూరు జనవరి 30 (జనం సాక్షి)

రేవంత్ రెడ్డి ప్రజలకిచ్చిన హామీలు గాలికి వదిలేసి చిల్లర రాజకీయాలు చేస్తా ఉండు అని, కెసిఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం అంటే సూర్యునిపై ఉమ్మేసినట్టే అని ఇప్పటికైనా రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే విధంగా పాలనపై దృష్టి సారించాలని, తెలంగాణ తెచ్చిన కెసిఆర్‌ను రాజకీయ కక్ష తోటి నోటీసుల పేరుతో ప్రశ్నించడం అంటే తెలంగాణ ఆత్మగౌరాన్ని కించపరచడమే అని మండల బిఆర్ఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం రోజు రాంపూర్ క్రాసింగ్



వద్ద వరంగల్ టు హనుమకొండ హైవే రహదారిపై నంగునూర్ మండలం బిఆర్ఎస్ శ్రేణులు రాస్తారో ఒక నిర్వహించి ఆందోళన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ రాగుల సారయ్య, వేముల వెంకటరెడ్డి, కోల రమేష్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కులకు భంగం కలిగించవద్దు

తహసిల్దార్ శ్రీనివాసులు

చిన్నంబావి జనవరి 30 జనం సాక్షి పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని లక్ష్మీపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం లో తహసీల్దార్ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. తహసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈనాడు సభ్య సమాజం చాలా మారింది అందుకు అనుగుణంగా కుల,మత బేధాలు లేకుండా అందరూ కలసి, మెలసి జీవించాలని అన్నారు. ఇప్పటికి ఇంకా ఎవరైనా అంటరానితనం పాటించి కులం పేరుతో దూషించిన, పవిత్ర దేవాలయశీలోకి ప్రవేశం నిషేదించిన, హోటల్లలో రెండు గ్లాసుల పద్ధతి పాటించిన మాకు ఫిర్యాదు చేస్తే పోలీస్ అధికారులతో కలిసి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా మన మండలం లోని కొప్పునూర్ ఎస్సీ బాలుర వసతిగృహం గతంలో ఒకటి, రెండు సార్లు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. మెనూ ప్రకారం భోజనం పెడుతూ, ఎలాంటి ఫిర్యాదులు లేకుండా నడపడం గర్వకారణం. అందుకే మీ పిల్లలు ఎవరైనా ఉంటే,వచ్చే విద్యా సంవత్సరంలో కొప్పునూర్ ఎస్సీ బాలుర వసతి గృహంలో చేర్పించాలని సూచించారు.



ఎంపీడీఓ మాట్లాడుతూ కుల, మత బేధాలు లేకుండా అందరం కలసి, మెలసి ఉన్నప్పుడే గ్రామ అభివృద్ధి సాధ్యమన్నారు. చివరగా కొప్పునూర్ ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తహసీల్దార్, ఎంపీడీఓ లు యువ రక్తంతో వచ్చి ఈ సమాజానికి చేతనైనశీత ఏదో మంచి కార్యక్రమం చేయాలని వచ్చారు. మీకు ఏ పని కావాలన్న వారి సలహా తీసుకొని అభివృద్ధి సాధించాలి. అంటరానితనం ఎవరైనా పాటిస్తే వారిని పోలీస్ అధికారులను సంప్రదించి మీ ఇబ్బందులను తొలగించుకో వాలని అన్నారు. అనంతరం పోలీస్ శాఖ సిబ్బంది, మెడికల్ సిబ్బంది షెడ్యూల్ కులాల ప్రజలకు, హాస్టల్ విద్యార్థులకు తాము చేస్తున్న సేవలు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ, కొప్పునూర్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, పోలీస్ శాఖ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, రెవిన్యూ, పంచాయతీ రాజ్ సిబ్బంది, సర్పంచ్, షెడ్యూల్డ్ కులాల ప్రజలు, తదితరులు హాజరయ్యారు.

# జాలపల్లి గ్రామంలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

చేర్యాల జనవరి 30, (జనంసాక్షి) : జాలపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా మన గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ భవనం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ చెట్కూరి కమలాకర్ యాదవ్ హాజరై మాట్లాడారు. ప్రజల మౌలిక హక్కులు, రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛలు, సమానత్వం వంటి అంశాలపై గురించి వివరిస్తూ ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ఉన్న హక్కులు తెలుసుకోవడం ఎంత ముఖ్యమో సమావేశం ద్వారా వివరించారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, ఉపాధి, భద్రత వంటి హక్కులతోపాటు గ్రామీణ ప్రాంత ప్రజలు తమ హక్కుల కోసం చట్టపరంగా ఎలా పోరాడాలో, అణగారిన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేకంగా చర్చ జరిపారు. ఉపసర్పంచ్ పరుశరామ్ గౌడ్,వార్డ్ సభ్యులు నాగుపల్లి సంపత్ మాజీ వార్డ్ సభ్యులు వెంకటేష్ యాదవ్,లింగాల సాగర్ రెవెన్యూ అధికారులు ఆర్ ఐ నవీన్,జిపిఓ కృష్ణ, కార్యదర్శి శ్రీనివాస్, ఆశావర్కర్ మానెమ్మ, ఎస్సీ కుల పెద్దలు పాల్గొన్నారు.



# చోరీకి గురైన సెల్ ఫోన్ అందజేత

చారకొండ,జనవరి 30 (జనంసాక్షి) మండలంలోని జేపల్లి పంచాయతీ పరిధిలోని నెమలిగుట్టతండా కు చెందిన అరుణ్ కు చెందిన సెల్ ఫోన్ ఇటీవల చోరీకి గురైంది. దీంతో బాధితుడు సీఈఐఆర్ యాప్ లో దరఖాస్తు చేయగా సైబర్ క్రైం వారియర్ ఆంజనేయులు సెల్ ఫోన్ నెంబర్ ట్రేస్ చేసి రికవరీ చేశారు. శుక్రవారం బాధితుడికి పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేశారు. బాధితుడు సైబర్ క్రైమ్ వారియర్ ఆంజనేయులుకు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.



# భారీ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేద్దాం

ఫిబ్రవరి 3న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు
మాజీ జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య పిలుపు



జడ్చర్ల, జనవరి 30 (జనంసాక్షి): బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఫిబ్రవరి 3న జడ్చర్లలో నిర్వహించనున్న 22వ భారీ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం జడ్చర్లలోని మాజీ మంత్రి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

గత 22 ఏళ్లుగా లక్ష్మారెడ్డిపై ఉన్న అభిమానంతో కార్యకర్తలు ఈ రక్తదాన శిబిరాన్ని ఒక మహాయజ్ఞంలా నిర్వహిస్తున్నారని యాదయ్య పేర్కొన్నారు. గత సంవత్సరం రికార్డు స్థాయిలో 2200 యూనిట్ల రక్తాన్ని సేకరించి అభిమానులు తమ ఉదారతను చాటుకున్నారని, ఈ ఏడాది కూడా అదే స్ఫూర్తితో ప్రతి కార్యకర్త, యువకుడు ముందుకు వచ్చి ప్రాణదాతలు కావాలని కోరారు. ఫిబ్రవరి 3న ఉదయం 8:00 గంటలకు కావేరమ్మపేట మున్సిపల్ కార్యాలయం నుండి ఫ్లైఓవర్ మీదుగా చౌరస్తా వరకు భారీ ర్యాలీ, అనంతరం జడ్చర్ల చౌరస్తాలో అభిమానుల సమక్షంలో కేక్ కటింగ్,ఉదయం 9 గంటలకు ప్రేమ్ రంగా గార్డెన్స్‌లో రక్తదాన శిబిరం ప్రారంభం అవుతుందని, ఈ రక్తదాన శిబిరంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. శిబిరానికి విచ్చేసిన వారందరికీ మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుం దన్నారు.

ఈ ఏడాది కూడా బిఆర్ఎస్ శ్రేణులు, లక్ష్మారెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో మాజీ మార్కెట్ చైర్మన్ పిట్టల మురళి, మండల పార్టీ అధ్యక్షుడు రఘుపతి రెడ్డి, నాయ కులు రామ్మోహన్, మండల యువత అధ్యక్షులు వల్లూరు వీరేష్, శ్రీశైలం యాదవ్, ఇంతియాజ్ అహ్మద్ ఖాన్, కౌన్సిలర్లు సతీష్, నంద కిషోర్ గౌడ్, చైతన్య, కృష్ణయ్య, నాయకులు కరాటే శ్రీను, బి. కృష్ణారెడ్డి, మల్లేష్ యాదవ్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## అట్టహాసంగా నందు నామినేషన్

నారాయణపేట జనవరి 30(జనం సాక్షి): నారాయణపేట మున్సిపాలి టీ 22వ వార్డు కౌన్సిలర్ స్థానానికి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ శుక్రవారం బిజెపి అభ్యర్థిగా అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు.అంబా భవా నీ ఆలయంలో మహిళలు కార్యకర్తలతో కలిసి పూజలు నిర్వహించి భారీ ర్యాలీతో మున్సిపాలిటీకి చేరుకుని రిటర్నింగ్ అధికారి కి నామినేషన్ పత్రాలను దాఖ లు చేశారు. ఈ సందర్భంగా నందు నామాజీ మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీ పై కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు భ్రమలు తొలిగిపోయాయని అన్నారు. పట్టణంలో ప్రజల సమస్యలు తీరి అభివృద్ధి కావాలంటే అది బీజేపీకే సాధ్యమని ప్రజ లు గుర్తించారని అన్నారు. ప్రజల విశ్వాసం తో నారాయ ణపేట మున్సిపాలిటీ పై బిజె పి జెండా ఎగురుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయ కులు క్యాతన్ రఘునాథ్, సంతోష్,సైదప్ప, హనుమంతరావు,ఉమాకాంత్ ,మహేష్ ,కుమార్ తదితరులు పాల్గొ న్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పురపాలక నామినేషన్ల ప్రక్రియ

-జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు




గద్వాల నడిగడ్డ, జనవరి 30(జనం సాక్షి);
జోగులాంబ గద్వాల జిల్లాలో గద్వాల, అయిజ,అలంపూర్, వడ్డేపల్లి పురపాలక సంస్థలకు 2026,ఫిబ్రవరి 11న జరగనున్న ఎన్నికల నేపథ్యంలో మూడు రోజులపాటు పురపాలక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ జరుగుతుండగా, శుక్రవారం చివరి రోజు కావడంతో పెద్ద మొత్తంలో నామినేషన్ల ప్రక్రియ జరిగిందని, నామినేషన్ల ప్రక్రియ అంత కూడా ప్రశాంత వాతావరణంలో సజావుగా ముగిసిందని జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు తెలిపారు. గద్వాల,అయిజ, అలంపూర్, వడ్డేపల్లి పురపాలక సంస్థల పరిధిలో నామినేషన్ల స్వీకరణలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా నామినేషన్ కేంద్రాల వద్ద పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టి, నిరంతర పర్యవేక్షణ నిర్వహించడంతో అభ్యర్థులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగలేదని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం శాంతియుతంగా సాగేందుకు అభ్యర్థులు, ప్రజలు పూర్తి స్థాయిలో పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# బుద్ధారం గండిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

రేవల్లి, జనవరి 30 (జనంసాక్షి) గోపాల్ పేట మండలంలోని బుద్ధారం గండి చెక్ డ్యాం లో శుక్రవారం మధ్యాహ్నం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. మృతదేహం బోర్ల పడి ఉండడంతో గుర్తు పట్టడానికి సాధ్యం కావడం లేదని స్థానికులు తెలిపారు. స్థానికుల ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న గోపాల్ పేట ఎస్సై జగన్మోహన్ మృతదేహాన్ని వెలికి తీసి, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి మార్చరిలో మృతదేహాన్ని ఉంచినట్లు తెలిపారు.





## తప్పుడు వార్తలపై ఆగ్రహం చెందిన సిరసనగండ్ల సర్పంచ్ కమల్ల రామస్వామి

**-రామచంద్రపురం సర్పంచ్ జ్యోతి మాధవరెడ్డి**



చారకొండ, జనవరి 30(జనంసాక్షి)
మండలంలోని సిరసనగండ్ల గ్రామం మేడికుంటలో అక్రమంగా మట్టి రవాణా జరిగిందని వచ్చిన తప్పుడు వార్తలను ముకుమ్మడిగా ఖండిస్తున్నామని సిరసన గండ్ల సర్పంచ్ కామల్ల రామస్వామి, రామచంద్రపురం సర్పంచ్ జ్యోతి మాధవరెడ్డిలు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడికుంట పరిసర ప్రాంతాలను నూతన పాలకవర్గం చేరుకొని పరిశీలించామన్నారు. 300కు పైగా టిప్పర్లతో మట్టి మాఫియా జరిగిందని,కాంట్రాక్టర్ తో కుమ్మక్కై నూతనంగా ఎన్నికైన పాలకవర్గం సైతం పట్టించుకోవడంలేదని వచ్చిన వార్తల్లో ఏమాత్రం నిజం లేదన్నారు.సర్పంచ్ ఎన్నికల కంటే ముందే శిరసన గండ్ల,రామచంద్రపురం వరకు రెండు కిలోమీటర్ల రోడ్డు సాంక్షన్ అయిందని,ఎన్నికల కంటే ముందుగానే రెండు టిప్పర్ల మట్టిని మాత్రమే కుంటలో నుంచి తీసి రోడ్డు కిరువైపులా పరిచారని పేర్కొన్నారు.ఎన్నికల కంటే ముందే జరిగిన వాటికి నూతన పాలకవర్గం ఎలా బాధ్యత వహిస్తుందని ప్రశ్నించారు.సరిగా ఒకటి రెండు టిప్పర్లు మల్లడానికి స్థలం లేని ప్రాంతంలో 300 కు పైగా టిప్పర్లతో రవాణా జరిగిందని,ఒక్కో ట్రిప్పుకు 600 నుండి 1000 రూపాయలు అమ్మి సొమ్ము చేసుకోవడం జరిగిందని తప్పుడు వార్తలు రాయడం, ప్రజల్ని గందరగోళానికి గురిచేయడం సరికాదన్నారు. వార్తా పత్రికలు నిజాలను రాస్తూ,ప్రజా సమస్యలను వెలికి తీయడంలో కీలకంగా వ్యవహరించాలని అన్నారు. తప్పుడు వార్తలు,అవాస్తవాలను వార్తలుగా రాసి ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తూ అభివృద్ధిని అడ్డుకోవాలని చూడడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో జోరుగా గుడుంబా తయారీ

**- ఎక్సైజ్ దాడులు.. బెల్లం పానకం ధ్వంసం**

ఊర్కొండ: జనవరి30,(జనం సాక్షి) : పల్లెల్లో జోరుగా గుడుంబా తయారీ అవుతుందని తెలియడంతో ఆబ్కారీ శాఖ దాడులు నిర్వహించి బెల్లం పానకం ధ్వంసం చేసిన సంఘటన మండలములో చోటుచేసుకుంది. డిటిఎఫ్ సీఐ రాజ్యలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని భావాజి తండా లో శుక్రవారం సారాయి తయారు చేసే స్థావరాలపై దాడులు నిర్వహించమని అన్నారు. బావాజీ తండాలో 250 లీ. ఎఫ్ జే వాష్, 30 కిలోల బెల్లం,బీ30 కిలోల పటికను అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగిందని అన్నారు. ఆబ్కారీ శాఖ అధికారులు కల్వకుర్తి ఎస్ ఐ వివేక్, సిబ్బంది నార్య, పరుశరామ్, తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.



## 12వ వార్డు బీజేపీ పార్టీ అభ్యర్థిగా సాహితీ రాము నామినేషన్

**సంగారెడ్డి టౌన్ జనవరి 30 జనం సాక్షి**
సంగారెడ్డి లోని 12 వ వార్డు బీజేపీ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సాహితీ రాము తమ వార్డు ప్రజలు వెంటరాగా ఇంటి నుండి మున్సిపాలిటీ వరకు ర్యాలీ గా వెళ్లి నామినేషన్ వేశారు.వార్డు ప్రజల ఆశీర్వాదంతో కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలు తనను గెలిపిస్తాయని అన్నారు. వార్డులో గత పాలకులు చేసిన అభివృద్ధి శూన్యమని రోడ్లు చాలా అధ్వానంగా ఉన్నాయని తాను గెలిస్తే కాలనీలోని రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ కచ్చితంగా పూర్తి చేస్తానని అన్నారు. ఎంపీ, ఎమ్మెల్సీ నిధులు ఉపయోగించి కాలనీ అభివృద్ధికి బాటలు వేస్తామని ఆయన అన్నారు.



రాజకీయాల్లోకి కొత్తగా వచ్చిన నాకు సేవ చేయడమే తెలుసని తనను గెలిపిస్తే వార్డు సర్వతో ముఖాభివృద్ధికి సర్వదా కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రచారం

**- ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గడపగడపకు ప్రచారం**



సంగారెడ్డి టౌన్ జనవరి 30 (జనం సాక్షి)
మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శుక్రవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని 32, 33 వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల బాకీ కార్డులను పంపిణీ చేస్తూ, ఇప్పటివరకు అమలుకాని హామీలను ప్రజలకు గుర్తు చేశారు. కాంగ్రెస్ హామీలు అమలుకావాలంటే కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి రాజనర్సు, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, అభ్యర్థులు నాయికోటి నవీన్, గోవర్ధన్ నాయక్, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, వార్డు ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జూపల్లిలో విద్యార్థులకు బ్యాంక్ లావాదేవిలపై అవగాహన

చారకొండ, జనవరి 30: (జనంసాక్షి)
విద్యార్థులు బ్యాంక్ లావాదేవిలు,ఖాతాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ దేవేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని జూపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో బ్యాంక్ లావాదేవిలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మేనేజర్ దేవేందర్ బ్యాంక్ సేవల వినియోగాలను వివరించారు.విద్యార్థులు ఆన్ లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.బ్యాంక్లో కళాజాత బృందం ఆధ్వర్యంలో పథకాలు,ఇన్సురెన్స్, రుణాలు తదితరులు పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో బ్యాంక్ మిత్ర నాగలక్ష్మి, కళాజాత బృందం ప్రతినిధులు మధు,మధన్, హెచ్ఎం సుకన్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయంకావడంతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే కాకుండా పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రల భక్తులు స్వామిని దర్శించుకుంటారు.

**నేడు కళ్యాణోత్సవం.. రేపు రథోత్సవం:**
బ్రహ్మోత్సవాల్లో భాగంగా జనవరి 31 నేడు శనివారం ఉదయం నుంచే ఆలయంలో విశేష పూజలు, హోమాలు నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు స్వామివారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరగనుంది. ఈ వేడుకను వీక్షించేందుకు వేలాదిగా భక్తులు వస్తారు. రాత్రికి చిన్నతేరు నిర్వహిస్తారు. ఫిబ్రవరి 1 రాత్రికి అత్యంత కీలకమైన రథోత్సవం (పెద్దతేరు) నిర్వహిస్తారు. రథోత్సవానికి భక్తులు అదిక సంఖ్యలో తరలివస్తారు. ఫిబ్రవరి 2 మధ్యాహ్నం శకటోత్సవం (బండ్ల ఊరేగింపు) ఘనంగా నిర్వహిస్తారు. 3వ తేదీన గరుడ వాహన సేవ, 4న గజవాహన సేవ, 5వ తేదీన శేష వాహన సేవలు, ఫిబ్రవరి 8వ తేదీన గరుడ, శేష వాహనాలపై స్వామి వారి ఊరేగింపు అమృత స్నానము, అనంతరం జాతర ముగుస్తుంది.

**జాతరకు సర్వం సిద్ధం :** వంశపారంపర్య ధర్మకర్త నరహరి భీంసేనాచార్య పర్యవేక్షణలో ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, రంగురంగుల పుష్పాలతో



సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు.స్వామి కలివనోత్సవం సందర్భంగా పట్టణానికి చెందిన గంట మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేస్తారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం గట్టి బందోబస్తును ఏర్పాటు చేసింది. ఫిబ్రవరి 08 గరుడ, శేష వాహనాలపై స్వామివారి ఊరేగింపు, చక్రతీర్థం (అమృత స్నానము)తో ఈ ఉత్సవాలు ముగుస్తాయి. భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు కోరుతున్నారు.



